స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 150 | ఆదివారం, అక్టోబర్ 18, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 12 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 150 | SUNDAY, OCTOBAR 18, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 12 | RS : 5-00 |


సీఎం రేవంత్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు



2

## దుర్గాపూజలో తొక్కిసలాట

# 17 మంది మృతి

- మరో 35 మందికి పైగా తీవ్ర గాయాలు
- గాలివాన ఉధృతితోనే చోటుచేసుకున్న తొక్కిసలాట..
- కోల్‌కతాలోని శారదాపార్క్ వద్ద నవరాత్రుల్లో విషాదం
- ప్రధాని నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి..
- మృతుల కుటుంబాలకు రూ.2లక్షల పరిహారం ప్రకటన





**కోల్‌కతా:** కోల్‌కతా దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఉత్తర కోల్‌కతాలో ఏర్పాటు చేసిన దుర్గా మండపంలో శనివారం సాయంత్రం జరిగిన తొక్కిసలాటలో 17 మంది భక్తులు మరణించగా, 40 మందికి పైగా గాయపడ్డారు. సప్తమిని పురస్కరించుకుని దుర్గామాతకు పూజలు ఆచరించడానికి పెద్దయెత్తున భక్తులు రావడంతో ఒక పక్క వర్షం పడుతుండగా జరిగిన తొక్కిసలాటలో ఈ విషాదం చోటు చేసుకుంది. శారదా పార్క్ వద్ద ఏర్పాటు చేసిన దుర్గా మండపంలో ఈ తొక్కిసలాట చోటుచేసుకుందని పోలీసులు చెప్పారు. ఒక పక్క వర్షం పడుతున్నా భక్తులు పెద్ద యెత్తున రావడంతో ఈ ఘటన జరిగిందని తెలిపారు. మృతుల్లో 13 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. క్షతగాత్రులను కోల్‌కతా మెడికల్ కాలేజీ దవాఖానకు తరలించారు. పోలీసులు, విపత్తు నిర్వహణ, ఫైర్ బ్రిగేడ్ అధికారులు ఘటనా స్థలికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. మండప నిర్వాహకులు కూడా బాధితులకు సహాయం అందించారు. ఘటనా స్థలి అంతా అంబులెన్స్‌ల సైరన్‌లు, బాధిత కుటుంబాల ఆర్తనాదాలతో నిండిపోయింది. పెద్దయెత్తున తొక్కిసలాట చోటుచేసుకోవడంతో పలువురు స్పృహతప్పి పడిపోయారని, దీంతో బాధితుల బంధువులు వారిని బైక్‌లపై దవాఖానలకు తీసుకుని పోయారని ప్రత్యక్ష సాక్షి ఒకరు తెలిపారు. ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు రెండూ ఇరుకుగా ఉన్నాయని, సరైన లైటింగ్ లేదని, ఈ ఘటనలో తన కుమార్తె, మనవరాలు గాయపడ్డారని మరో బాధితుడు తెలిపారు. బాధితులకు సమాచారం అందించడానికి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఒక ఉచిత హెల్ప్ లైన్ ఏర్పాటు చేసింది. తొక్కిసలాట ఘటన తర్వాత మండప నిర్వాహకులు ప్రవేశాన్ని నిలిపివేసి లైట్లను ఆర్పివేశారు. ఈ ఘటన ఎలా జరిగిందో అర్థం కావడం లేదని మండప పూజా నిర్వాహకులు బికాస్ దాస్ తెలిపారు. శనివారం రాత్రి 7.40 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

### రూ.2లక్షల పరిహారం

కోల్‌కతా తొక్కిసలాట ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. మృతుల కుటుంబాలకు 2లక్షలు, గాయపడిన వారికి 50 వేల రూపాయలు పరిహారంగా ప్రకటించారు



## గోదావరి–కావేరీ అనుసంధానంతో

# తెలంగాణకు ముప్పు

- తెలంగాణ నీటి హక్కులకు నష్టం జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపణ
- నవంబర్ 3న ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశం ఎజెండాపై ప్రస్తావన
- చంద్రబాబు ప్రతిపాదనకు రేవంత్‌రెడ్డి మద్దతిస్తున్నారంటూ విమర్శ
- సాగునీటి నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యమంటూ ధ్వజం



**హైదరాబాద్, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ నీటి హక్కులకు గోదావరి–కావేరీ నదుల అనుసంధానం ద్వారా ముప్పు ఏర్పడే అవకాశం ఉందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. నవంబర్ 3న ఢిల్లీలో జాతీయ జల అభివృద్ధి సంస్థ సమావేశం జరగనుందని, ఆ సమావేశం ఎజెండాలో గోదావరి–కావేరీ అనుసంధాన అంశాన్ని చేర్చి వివిధ రాష్ట్రాలకు పంపించారని తెలిపారు. ఈ ప్రతిపాదన తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి రావాల్సిన నదీ జలాల విషయంలో ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాలని, తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అనుసంధాన ప్రతిపాదనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2026 అక్టోబర్ 7న పోలవరం నుంచి గోదావరి–కావేరీ అనుసంధానాన్ని చేపట్టాలని, ఈ అంశాన్ని సమావేశం ఎజెండాలో చేర్చాలని లేఖ రాసినట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆ లేఖ అనంతరమే ప్రతిపాదనను ఎజెండాలో చేర్చి నవంబర్ 3న సమావేశం నిర్వహించేందుకు చర్యలు చేపట్టారని ఆరోపించారు. తొలుత పోలవరం–బనకచర్ల అనుసంధానం పేరుతో గోదావరి నుంచి 200 టీఎంసీల నీటిని తరలించే ప్రతి పాదనను ముందుకు తెచ్చారని, ఆ తర్వాత నల్లమల సాగర్ పేరుతో మరో రూపంలో ప్రయత్నించారని విమర్శించారు. ఇప్పుడు గోదావరి–కావేరీ అనుసంధానం పేరుతో పోలవరం నుంచి బొల్లపల్లి, నాగార్జునసాగర్, సోమశిల మీదుగా కావేరికి నీటిని తరలించే ప్రతిపాదనను తెరపైకి తీసుకొచ్చారని తెలిపారు. గతంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులు ముందుకు సాగకపోవడంతో కొత్త మార్గంలో ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ ప్రతిపాదనలో తెలంగాణ ప్రయోజనాలకు తగిన ప్రాధాన్యం లేదని, రాష్ట్ర నదీ జలాలపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి జలాల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యంగా మిగతా 2లో..



## ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాపై

# ఈడీ దాడులు

- ఐదు నగరాల్లో 20 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు
- పత్రాలు, డిజిటల్ పరికరాలు స్వాధీనం
- పలు సంస్థలు, వ్యక్తుల బ్యాంకు ఖాతాలు స్తంభింపు
- 200కు పైగా షెల్ కంపెనీల ద్వారా లావాదేవీల ఆరోపణలు

2 లో..

# మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం

- ఏక్తా దివస్ ర్యాలీకి డీజీపీ సి.వి. ఆనంద్ శ్రీకారం
- పలు రాష్ట్రాల పోలీసు బైక్ రైడర్ల భాగస్వామ్యం
- అక్టోబర్ 31న ఏక్తా నగర్‌కు చేరుకోనున్న ర్యాలీ
- 2029 డిసెంబరు నాటికి మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి



**హైదరాబాద్, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య):** రాష్ట్రీయ ఏక్తా దివస్‌లో భాగంగా నిర్వహిస్తున్న జాతీయ మోటార్‌సైకిల్ ర్యాలీని తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్న ఈగిల్ ప్రధాన కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. దేశంలో ఐక్యత, సమగ్రతను చాటడంతోపాటు మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ర్యాలీని నిర్వహిస్తున్నారు. తెలంగాణకు చెందిన ఏడుగురు పోలీసు బైక్ రైడర్లు ఈ కార్యక్రమంలో పాల్గొంటుండగా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులకు చెందిన రైడర్లు కూడా వారితో కలిసి ప్రయాణించనున్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన పోలీసు సిబ్బంది ఒకే లక్ష్యంతో ముందుకు సాగడం ద్వారా దేశ ఐక్యతను చాటాలని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ ర్యాలీ ద్వారా భారతదేశ భిన్నత్వంలో ఏకత్వం అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. మాదకద్రవ్యాలపై పోరాటం, మత్తుపదార్థాల రహిత భారతదేశ నిర్మాణం అనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర పోలీసు సంస్థలకు చెందిన సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రారంభమైన ర్యాలీలు అక్టోబర్ 31వ తేదీ నాటికి గుజరాత్‌లోని ఏక్తా నగర్‌కు చేరుకోనున్నాయి. దేశవ్యాప్తంగా పోలీసు సిబ్బంది పాల్గొంటున్న ఈ కార్యక్రమం జాతీయ సమైక్యతను చాటడంతోపాటు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి దోహదపడనుంది. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకునేందుకు ఏక్తా నగర్‌లో ప్రత్యేక పరేడ్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణకు చెందిన గ్రేహౌండ్స్ బృందం కూడా పాల్గొననుంది. దేశ భద్రత, ప్రజల రక్షణ కోసం విధులు నిర్వర్తిస్తూ ప్రాణాలు అర్పించిన పోలీసు సిబ్బంది సేవలను గుర్తుచేసుకోవడం ఈ పరేడ్ ముఖ్య ఉద్దేశం. ఏక్తా దివస్ సందర్భంగా నిర్వహిస్తున్న ర్యాలీ, పరేడ్ కార్యక్రమాల ద్వారా పోలీసు శాఖలోని సిబ్బంది మధ్య సమన్వయం, జాతీయ ఐక్యత, ప్రజాసేవ పట్ల నిబద్ధతను చాటనున్నారు. వివిధ



## జనసేన తెలంగాణ చీఫ్‌గా

# గడల శ్రీనివాసరావు

- నియామక పత్రం అందజేసిన పార్టీ అధినేత పవన్ కల్యాణ్
- పూర్తిస్థాయి బాధ్యతలు స్వీకరించిన గడల శ్రీనివాసరావు
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా పోటీ
- తెలంగాణలో పార్టీ బలోపేతంపై దృష్టి

2 లో..




2 లో..

## నీరు, విద్యుత్ పొదుపుపై

# చైతన్యం కల్పించాలి

- యువ కళాకారులకు భట్టి విక్రమార్క పిలుపు
- ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ పెరుగుదల
- ప్రజల్లో అవగాహన పెంచేందుకు సినీ ప్రముఖులు ముందుకు రావాలి
- 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్' అవార్డుల ప్రదానం

# వినోదంలో పెను విషాదం

- ఇంజనీరింగ్ కాలేజీ ఉత్సవంలో ప్రమాదం
- విద్యార్థినులు దాండియా ఆడుతుండగా
- ఈదురుగాలులతో నేలకూలిన లైటింగ్ సిస్టమ్
- ఇద్దరు కవలలకు తీవ్రగాయాలు.. ఒకరి మృతి
- మరో 19 మందికి తీవ్ర గాయాలు
- నాదర్‌గుల్‌లోని ఎంవీఎస్ఆర్ కాలేజీలో ఘటన
- ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి





**హైదరాబాద్, అక్టోబరు 17 (వార్త వేదిక సూర్య):** రంగురంగుల విద్యుత్ దీపాల కాంతుల నేపథ్యంలో, డీజే హోరులో వినిపిస్తున్న పాటలకు విద్యార్థినీ విద్యార్థులు జోరుగా డ్యాన్సులు చేస్తున్నారు. సంతోషం, ఉత్సాహంతో నిండిన ఆ వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఈదురుగాలులకు భారీ లైటింగ్‌సిస్టం కిందపడటంతో.. విద్యార్థులు హాహాకారాలు చేశారు. అప్పటిదాకా కేరింతలతో నిండిపోయిన ఆ ప్రాంతమంతా దుఃఖం, ఉత్కంఠ వ్యాపించాయి. హైదరాబాద్‌లోని నాదర్‌గుల్‌లో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం ఈ దారుణం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న కవల అక్కాచెల్లెళ్లు సోనా, మీనా తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స తీసుకుంటూ సోనా మరణించగా, మీనా కోలుకుంది. మరో 19 మంది విద్యార్థినులు గాయాలతో పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. కాలేజీ ఆవరణలో శుక్ర, శనివారాల్లో రెండురోజుల పాటు 'సంగమం-2026' పేరుతో జాతీయస్థాయి సాంస్కృతిక ఉత్సవాలను ఏర్పాటు చేశారు. శనివారం దాండియా నిర్వహించారు. మైదానంలో విద్యార్థులు, విద్యార్థినుల కోసం వేర్వేరుగా ఏర్పాట్లు చేశారు. రెండు చోట్లా విద్యుత్ లైట్లతో భారీ సెట్టింగ్‌లు వేశారు. డీజే సౌండ్‌లో విద్యార్థినీ విద్యార్థుల డ్యాన్సులతో ఆ ప్రాంగణమంతా సందడిగా మారింది. అదే సమయంలో వాతావరణంలో అనూహ్యంగా మార్పులు వచ్చి, బలమైన గాలులు వీయడం మొదలైంది. విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన ప్రదేశంలోని హారిజంటల్ (అడ్డంగా ఉన్న) లైటింగ్ పోల్ ఒక్కసారిగా కిందకు ఒరిగింది. దీంతో దానికి అనుసంధానమై ఉన్న వర్టికల్ (నిలువు) లైటింగ్ పోల్స్ కూడా పడిపోయాయి. హఠాత్తుగా ఈ పరిణామం మిగతా 2లో..



## తెలంగాణలోని 315 మండలాల్లో

# కరువు

- తక్షణ సాయం అందించండి
- కేంద్ర మంత్రి శివరాజ్‌కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి..
- డిసెంబరు 9న ఖమ్మం రండి: సీఎంకు ఆహ్వానం

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** ఎల్‌నినో కారణంగా తెలంగాణలోని 315 మండలాల్లో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, కేంద్రం తక్షణమే సాయం అందించాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ మిగతా 2లో..

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA · TELUGU DAILY సంపుటి:2 | సంచిక: 150 ఆదివారం 18 అక్టోబర్, 2026

## తెలంగాణలోని 315 మండలాల్లో కరువు

(మొదటి పేజీ తరువాయి)

చౌహాన్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శివరాజ్‌సింగ్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్' వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణలో ఖేత్ బచావో కార్యక్రమాన్ని అక్టోబరు 22 నుంచి నవంబరు 30 వరకు నిర్వహిస్తామని తెలిపారు. ఎరువుల ధరలు, రాయితీలను హేతుబద్ధీకరించాలని, ప్రధాన పంటలకు పరిమితి లేకుండా 100 శాతం కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు. అలాగే వీబీజీరామ్‌జీ పథకం కింద నిధుల కేటాయింపును పెంచాలని విజ్ఞప్తి చేశారు.

**సీతారామ కాలువలను పైపులైన్లుగా మార్చాలి**

సీతారామ ఎత్తిపోతల పథకంలో భూసేకరణ ప్రధాన సమస్యగా మారడంతో.. పంపిణీ కాలువను సాధ్యమైన చోట్ల పైపుల వ్యవస్థగా మార్చాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ విధానంతో సుమారు 9,767 ఎకరాల భూమి ఆదా కావడంతో పాటు భూసేకరణ వ్యయంలో రూ.2,148.74 కోట్ల వరకు తగ్గుతుందని వెల్లడించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయిన మంత్రి తుమ్మల.. పలు అంశాలను వివరించారు. దుమ్ముగూడెం ఆనకట్టపై దాదాపు రూ.30 లక్షల వ్యయంతో మీటరు నుంచి మీటరున్నర ఎత్తు వరకు ఇసుక బస్తాలను ఏర్పాటు చేస్తే సుమారు ఒక టీఎంసీ నీటిని నిల్వ చేసే అవకాశం ఉందన్నారు. అలాగే ఖమ్మం నగరంలో భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పథకాలకు నిధులు విడుదల చేయాలని కోరారు. కల్లూరిగూడెం ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీతో పాటు వెలుగుమట్ల హౌసింగ్ మోడల్ కాలనీని ప్రారంభించేందుకు డిసెంబరు 9న ఖమ్మం రావాలని ఆహ్వానించారు. మరోవైపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ మంత్రి తుమ్మల ఉత్తర్వులు జారీ చేశారు. చైర్మన్‌గా తోలెం కల్యాణి, వైస్ చైర్మన్‌గా కాకా రాములును నియమించారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల నుంచి వచ్చిన పోలీసు రైడర్లు ఒకే వేదికపై కలవడం ఈ కార్యక్రమంలో ప్రత్యేకతగా నిలవనుంది. మాదకద్రవ్యాల సమస్య దేశానికి తీవ్రమైన సవాలుగా మారిందని, దీనిని పూర్తిగా నిర్మూలించేందుకు భారతదేశం కట్టుబడి ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. 2029 డిసెంబరు నాటికి మాదకద్రవ్యాల సమస్యను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఈగిల్ విభాగంతోపాటు అన్ని పోలీసు విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వివరించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంతోపాటు ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారా సమస్యను ఎదుర్కొనేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం కూడా ఈ ప్రయత్నాల్లో భాగంగా కొనసాగుతోంది. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం పోలీసు శాఖ ఒక్కటే సాధించగలిగే లక్ష్యం కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని అధికారులు విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసినప్పుడు బాధ్యతాయుతంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

## సీఎం రేవంత్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

హైదరాబాద్, అక్టోబరు 17 (వార్త వేదిక సూర్య):

సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఆడబిడ్డలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, ఆడబిడ్డల ఆరాధనకు బతుకమ్మ నిలువెత్తు నిదర్శనమన్నారు. తీరొక్క పూలతో, ఘనమైన బతుకమ్మలతో ఆడబిడ్డలంతా ఆటపాటలతో సద్దుల బతుకమ్మ సంబురాలను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పండుగ వేళ ప్రతి ఇంటా సిరిసంపదలు, సుఖశాంతులు వెల్లివిరియాలన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు మాజీ సీఎం కేసీఆర్ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.



# వినోదంలో పెను విషాదం

(మొదటి పేజీ తరువాయి)

చోటుచేసుకోవటం, అనేక మందితో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయి ఉండటంతో తప్పించుకోవటానికి కూడా వీల్లేకుండా పోయింది. పలువురు విద్యార్థినులు పడిపోయిన పోల్స్ కింద నలిగిపోయారు. పలువురికి గాయాలయ్యాయి. ఈ హఠాత్ పరిణామంతో విద్యార్థినీ విద్యార్థులు తీవ్రదిగ్భ్రాంతికి గురయ్యారు. రోదనలు, హాహాకారాలు మిన్నంటాయి. కాలేజీ నిర్వాహకులు.. గాయపడిన వారిని చికిత్స కోసం ఆస్పత్రులకు తరలించారు. బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థిని నారాయణదాసు సోనా (18) తీవ్రగాయాలతో కామినేని ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ మరణించారు. ఆమె కవల సోదరి మీనా కూడా గాయపడినప్పటికీ.. చికిత్స తీసుకుంటున్న క్రమంలో కోలుకున్నారు. ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. గాయాలపాలైన మరో 19 మంది విద్యార్థినులకు స్థానికంగా ఉన్న ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. వారికి ఎలాంటి ప్రమాదం లేదని పోలీసులు తెలిపారు. ప్రమాద ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన విద్యార్థిని కుటుంబానికి సంతాపం తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ప్రమాదానికి కారణమైన వారిని గుర్తించి కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మరణించిన విద్యార్థిని కుటుంబానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సానుభూతి తెలిపారు. గాయపడిన విద్యార్థులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కళాశాలలో జరిగిన ప్రమాదంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బీజేపీ శ్రేణులు, విద్యార్థి సంఘాల నేతలు కళాశాల అద్దాలు పగలగొట్టారు. కార్లను ధ్వంసం చేశారు. కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుందంటూ నినాదాలు చేశారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థిని సోనా.. బీటెక్ ఈఈఈ మొదటి సంవత్సరం విద్యార్థిని. తన కవల సోదరి మీనాతో కలిసి కాలేజీ హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటుందని ఆమె బంధువులు తెలిపారు. సోనా, మీనాల స్వస్థలం వరంగల్. కాలేజీలో జరిగిన ప్రమాద ఘటన గురించి తెలిసి వారి తల్లిదండ్రులు నారాయణదాసు అశోక్, లక్ష్మి కామినేని ఆస్పత్రికి హుటాహుటిన తరలి వచ్చారు.

# మూడు దశల్లో సమగ్ర భూసర్వే

(మొదటి పేజీ తరువాయి)

మిగిలిన గ్రామాల్లోనూ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది జీవనాధారమని పేర్కొన్న మంత్రి, ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబరుకు ప్రత్యేక భూదార్ గుర్తింపు, ప్రతి రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. తరతరాలుగా కొనసాగుతున్న భూ వివాదాలను తగ్గించడంతో పాటు భూయాజమాన్య హక్కులపై స్పష్టత తీసుకురావడంలో ఈ సర్వే కీలకంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ప్రధాన ఆధారాలుగా ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. కాలక్రమేణా భూముల విభజనలు పెరగడం, సర్వే నంబర్ల ఉపవిభాగాలు ఏర్పడటం, పట్టణీకరణ విస్తరించడం, పరిపాలనా సరిహద్దుల్లో మార్పులు చోటుచేసుకోవడం వంటి కారణాలతో భూముల అసలు హద్దులపై స్పష్టత కొరవడిందని వివరించారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు సంప్రదాయ కొలత పరికరాలకు బదులుగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఉపయోగించిన గొలుసులు, కర్రలు, కొలత పట్టీల స్థానంలో డీజీపీఎస్, రోవర్లు, భౌగోళిక సమాచార వ్యవస్థ వంటి సాంకేతిక విధానాలతో భూములను శాస్త్రీయంగా కొలుస్తున్నామని చెప్పారు. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేయగా, మరో 400 రోవర్ల కొనుగోలుకు టెండర్లు ఖరారయ్యాయని వెల్లడించారు. ఈ పరికరాల వినియోగంతో సర్వే పనుల్లో వేగం, కొలతల్లో కచ్చితత్వం పెరగడంతో పాటు సేకరించిన సమాచారాన్ని డిజిటల్ రూపంలో భద్రపరిచేందుకు వీలవుతుందని వివరించారు.

సమగ్ర భూసర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూకమతానికి కచ్చితమైన సరిహద్దులు నిర్ణయించి, ప్రతి సర్వే నంబరుకు ప్రత్యేక భూదార్ నంబరు కేటాయించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఆధార్ తరహాలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపు కల్పించేలా భూదార్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. డీజీపీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని సంబంధిత సాంకేతిక వ్యవస్థలో నమోదు చేసి, భూభారతి పోర్టల్‌లో నిక్షిప్తం చేయనున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 2 కోట్ల 29 లక్షలకు పెరిగిందని వివరించారు. రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూదార్ నంబర్లు కేటాయించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. సర్వే ద్వారా ప్రతి భూకమతానికి ప్రత్యేక పటం సిద్ధం చేయడం వల్ల భవిష్యత్తులో భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్ల సమయంలో ఎదురయ్యే సమస్యలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. భూయాజమాన్య హక్కులపై స్పష్టత పెరగడం ద్వారా రైతులకు భరోసా కల్పించడమే కాకుండా, భూముల హద్దుల విషయంలో తలెత్తే వివాదాలను పరిష్కరించేందుకు మార్గం సుగమమవుతుందని చెప్పారు. తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని నేలకొండపల్లి మండలం కొంగర గ్రామ పరిధిలో మొత్తం 665 ఎకరాల్లో వందశాతం భూసర్వే విజయవంతంగా పూర్తయిందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అక్కడ త్వరలో భూదార్ పట్టాల పంపిణీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. సర్వే నిర్వహించే ముందు సంబంధిత పట్టాదారులకు తప్పనిసరిగా ముందస్తు నోటీసులు ఇవ్వాలని, సర్వేకు ఒకటి రెండు రోజుల ముందు గ్రామాల్లో చాటింపు వేయించాలని అధికారులను ఆదేశించారు. దీనివల్ల భూయజమానులు ముందుగానే సమాచారం తెలుసుకొని తమ భూముల హద్దులను నిర్ధారించుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. గ్రామాల్లోని ప్రభుత్వ భూములకు స్పష్టమైన గుర్తులు ఏర్పాటు చేయాలని, గ్రామకంఠం హద్దులను నిర్ధారించిన తర్వాతే సర్వే చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు, గ్రామకంఠం పరిధుల విషయంలో ఎలాంటి గందరగోళానికి తావులేకుండా చూడాలని, సర్వే పూర్తయిన గ్రామాల్లో భూయజమానుల అభ్యంతరాలను నిబంధనల ప్రకారం స్వీకరించి, పరిశీలించి పరిష్కరించాలని స్పష్టం చేశారు. భూసర్వేను కేవలం ప్రభుత్వ విధిగా కాకుండా ప్రజల జీవితాలను ప్రభావితం చేసే కీలక బాధ్యతగా గుర్తించాలని, ప్రజల సంతృప్తికి ప్రాధాన్యం ఇస్తూ సమన్వయంతో పనిచేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# ఇంటర్నెట్ వినియోగం పిల్లల ప్రాథమిక హక్కు

(మొదటి పేజీ తరువాయి)

పిల్లలపై లైంగిక దోపిడీ, వేధింపులకు సంబంధించిన అంశాలను గుర్తించి తొలగించే వ్యవస్థలను బలోపేతం చేయడానికి సంబంధించిన ఆదేశాలు జారీ చేసే క్రమంలో న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. పిల్లల భద్రతను నిర్ధారించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, అందుకోసం వారికి సమాచారాన్ని తెలుసుకునే అవకాశాలను పూర్తిగా మూసివేయడం సమంజసం కాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇంటర్నెట్ ద్వారా భావాలను వ్యక్తం చేయడంతోపాటు సమాచారాన్ని తెలుసుకోవడం, పొందడం, ఇతరులతో పంచుకోవడం వంటి హక్కులు కూడా ముడిపడి ఉన్నాయని సుప్రీంకోర్టు వివరించింది. అంతర్జాలం అనేది ఆలోచనలు, సృజనాత్మకత, సమాచార మార్పిడికి ఉపయోగపడే వేదిక అని పేర్కొంది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో నివసించే పిల్లలకు విద్యను అభ్యసించడానికి, అవసరమైన సమాచారాన్ని తెలుసుకోవడానికి ఇంటర్నెట్ ప్రధాన సాధనంగా ఉంటోందని తెలిపింది. అందరికీ సమానంగా విద్యా అవకాశాలు అందుబాటులో లేని పరిస్థితుల్లో అంతర్జాలం ద్వారా పిల్లలు అనేక విషయాలను నేర్చుకునే అవకాశం పొందుతున్నారని వివరించింది. ప్రత్యేక అవసరాలున్న పిల్లలు ఇతరులతో పరిచయాలు పెంచుకోవడానికి, తమలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్న వారితో అనుసంధానం కావడానికి కూడా అంతర్జాల వేదికలు తోడ్పడుతున్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో పిల్లల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఇంటర్నెట్ వినియోగంపై సంపూర్ణ నిషేధం విధించడం వల్ల వారికి అందే విద్యా, సమాచార, సామాజిక ప్రయోజనాలు దెబ్బతినే అవకాశం ఉందన్న అంశాన్ని ధర్మాసనం ప్రస్తావించింది. ప్రస్తుతం అంతర్జాలం పిల్లలకు పూర్తిగా సురక్షితమైన వేదిక కాదని సుప్రీంకోర్టు అంగీకరించింది. అయితే, అందులో ప్రమాదాలు ఉన్నాయనే కారణంతో పిల్లలను పూర్తిగా దూరం పెట్టడం సరైన పరిష్కారం కాదని స్పష్టం చేసింది. పిల్లలు ఇంటర్నెట్ వినియోగించకూడదని నిబంధనలు విధించినంత మాత్రాన వారు దాని వినియోగాన్ని పూర్తిగా ఆపేస్తారని భావించలేమని పేర్కొంది. అటువంటి ఆంక్షల వల్ల పిల్లలు నియంత్రణ లేని అంతర్జాల వేదికలు, వెబ్‌సైట్లను ఆశ్రయించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఆన్‌లైన్‌లో ప్రలోభాలకు గురైనప్పుడు, బెదిరింపులు ఎదురైనప్పుడు లేదా వేధింపులకు గురైనప్పుడు పిల్లలు తమకు జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పేందుకు వెనుకాడే పరిస్థితులు ఏర్పడవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. ఇంటర్నెట్ వినియోగించినందుకు తల్లిదండ్రులు మందలిస్తారనే భయంతో సమస్యలను దాచిపెట్టే అవకాశం ఉందని వివరించింది. అందువల్ల పిల్లలను అంతర్జాలానికి పూర్తిగా దూరం చేయడం కంటే, వారు సురక్షితంగా వినియోగించుకునేలా తగిన చర్యలు తీసుకోవడం అవసరమని ధర్మాసనం అభిప్రాయపడింది. పిల్లల వయసుకు తగిన భద్రతా చర్యలను సుప్రీంకోర్టు వ్యతిరేకించలేదు. తల్లిదండ్రుల అనుమతి, మార్గదర్శకత్వం, పర్యవేక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. పిల్లల ఖాతాల కోసం ప్రత్యేకంగా బాలల భద్రతా విధానాన్ని ప్రవేశపెట్టడం, ఖాతాలను ముందుగానే వ్యక్తిగతంగా ఉంచడం, తెలియని పెద్దల నుంచి వచ్చే సందేశాలు, పరిచయాలను పరిమితం చేయడం వంటి చర్యలను ప్రస్తావించింది. పిల్లలకు చూపించే ప్రకటనలు, ఇతర సమాచార అంశాలపై కూడా తగిన నియంత్రణలు ఉండాలని సూచించింది. ఈ చర్యలను ఎలా అమలు చేయాలి, వాటికి సంబంధించిన విధానాలను ఎలా రూపొందించాలి అనే అంశాలను కేంద్ర ప్రభుత్వ పరిశీలనకు వదిలింది. అదే సమయంలో పిల్లలకు హానికరమైన వయోజనుల సమాచార వేదికలు వంటి నిర్దిష్ట సేవలపై ఆంక్షలు విధించేందుకు తన వ్యాఖ్యలు అడ్డంకి కావని స్పష్టం చేసింది. అంటే పిల్లల స్వేచ్ఛను కాపాడుతూనే, వారి వయసు, అవసరాలు, ఎదురయ్యే ప్రమాదాలను పరిగణనలోకి తీసుకొని భద్రతా చర్యలను అమలు చేయాల్సిన అవసరాన్ని ధర్మాసనం గుర్తుచేసింది. ఇదిలా ఉండగా, అంతర్జాల వేదికల్లో పిల్లలపై లైంగిక దోపిడీకి సంబంధించిన సమాచారాన్ని గుర్తించి తొలగించేందుకు సమగ్ర జాతీయ సమాచార నిధిని ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. పిల్లలకు హాని కలిగించే సమాచారాన్ని గుర్తించే వ్యవస్థలను బలోపేతం చేయడం, అటువంటి అంశాలు వ్యాప్తి చెందకుండా నిరోధించడం ఈ చర్యల్లో కీలకమని పేర్కొంది. సామాజిక మాధ్యమాలు, ఇతర అంతర్జాల సేవలు పిల్లల భద్రతకు సంబంధించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాల్సిన అవసరాన్ని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది.

# ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాపై ఈడీ దాడులు

హైదరాబాద్, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య):

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్, సైబర్ మోసాలకు సంబంధించిన సిండికేట్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరోసారి దర్యాప్తును ముమ్మరం చేసింది. హైదరాబాద్, ముంబై, పుణే, మెహసానా, సూరత్ నగరాల్లోని 20 ప్రాంతాల్లో అక్టోబర్ 13న ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో మనీలాండరింగ్‌కు సంబంధించిన కీలక సమాచారం లభించినట్లు అధికారులు శనివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. కేసుతో సంబంధం ఉన్న పలు సంస్థలు, వ్యక్తులకు సంబంధించిన కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలు, ఇతర సాక్ష్యాధారాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద సంబంధిత వ్యక్తులు, సంస్థల పలు బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసినట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కార్యకలాపాల ద్వారా సేకరించిన సొమ్ము ఎక్కడికి మళ్లించబడింది, ఆ లావాదేవీల వెనుక ఎవరున్నారు అనే అంశాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వివరించారు. 'ఆల్ ప్యానెల్ ఎక్స్ఛేంజ్', 'ఎంజీఎం91' పేర్లతో నిర్వహించిన ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్ వేదికల ద్వారా ప్రజల నుంచి డబ్బు డిపాజిట్ చేయించుకుని మోసాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై ఈడీ విచారణ చేపట్టింది. ఈ కేసులో భాగంగా గతంలో పుణే, ముంబై, బెంగళూరు నగరాల్లోనూ అధికారులు సోదాలు నిర్వహించారు. ఎడ్సమ్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు రామ్ యూ రాంధానిని ఈ కేసులో అరెస్టు చేయగా, ప్రస్తుతం ఆయన న్యాయస్థాన ఆదేశాల మేరకు న్యాయ కస్టడీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధితుల నుంచి సేకరించిన నిధులను రాంధానికి చెందిన పుణే సంస్థ బ్యాంకు ఖాతాల్లోకి మళ్లించినట్లు దర్యాప్తులో గుర్తించారని వెల్లడించారు. ఈ ఆర్థిక లావాదేవీల వెనుక ఉన్న సంస్థలు, వ్యక్తుల పాత్రను నిర్ధారించేందుకు అధికారులు వివిధ కోణాల్లో ఆధారాలను పరిశీలిస్తున్నారు. రాంధానికి చెందిన సంస్థ 'ఐపైసా' పేరుతో ప్రత్యేక చెల్లింపుల వేదికను రూపొందించినట్లు ఈడీ దర్యాప్తులో గుర్తించింది. ఆ వేదిక ద్వారా ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వాహకుల లావాదేవీల కోసం 200కు పైగా షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించినట్లు అధికారులు ఆరోపిస్తున్నారు. ఈ కంపెనీల పేర్లతో జరిగిన లావాదేవీలు, వాటికి సంబంధించిన బ్యాంకు ఖాతాలు, నిధుల ప్రవాహాన్ని పరిశీలిస్తున్నారు. ప్రజల నుంచి సేకరించిన డబ్బు వివిధ సంస్థల ఖాతాల మీదుగా ఎలా మళ్లించబడిందనే విషయాన్ని గుర్తించేందుకు డిజిటల్ పరికరాల్లోని సమాచారం, స్వాధీనం చేసుకున్న పత్రాలను విశ్లేషిస్తున్నారు. ఈ సంస్థల ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశాలు, వాటి ద్వారా జరిగిన లావాదేవీల స్వరూపంపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు దుబాయ్ కేంద్రంగా సాగుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైందని ఈడీ పేర్కొంది. అక్రమ ఆర్థిక లావాదేవీలకు, నిధుల మళ్లింపునకు కొన్ని సహకార బ్యాంకులు కూడా తోడ్పడినట్లు అనుమానిస్తున్నామని తెలిపింది. ఆన్‌లైన్ బెట్టింగ్ ద్వారా వచ్చిన సొమ్మును దేశం దాటించేందుకు మూడు ప్రధాన మార్గాలను ఉపయోగించినట్లు అధికారులు గుర్తించారు. వాణిజ్య లావాదేవీల ముసుగులో వస్తువుల విలువను వాస్తవానికి మించి చూపించే విధానం, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీ యూనిట్ల పేర్లతో తెరిచిన ఇతరుల ఖాతాల నుంచి నగదు ఉపసంహరణలు, క్రిప్టో కరెన్సీగా మార్చి విదేశాలకు తరలించడం వంటి మార్గాలను ఉపయోగించినట్లు దర్యాప్తులో తేలిందని వెల్లడించారు. ఈ లావాదేవీల్లో సంబంధిత సంస్థలు, ఖాతాదారులు, మధ్యవర్తుల పాత్రను అధికారులు పరిశీలిస్తున్నారు. తాజా సోదాల్లో స్వాధీనం చేసుకున్న పత్రాలు, డిజిటల్ పరికరాలు, ఇతర ఆధారాల ఆధారంగా ఆన్‌లైన్ బెట్టింగ్ నెట్‌వర్క్ ఆర్థిక కార్యకలాపాలపై ఈడీ మరింత లోతుగా దర్యాప్తు చేపట్టనుంది. ఇప్పటికే స్తంభింపజేసిన బ్యాంకు ఖాతాలకు సంబంధించిన లావాదేవీలను పరిశీలిస్తూ నిధుల మూలాలు, వాటి బదిలీలు, విదేశాలకు తరలించిన సొమ్ము వివరాలను గుర్తించే ప్రయత్నం చేస్తోంది. బెట్టింగ్ వేదికలు, చెల్లింపుల సంస్థలు, షెల్ కంపెనీల మధ్య ఉన్న సంబంధాలను విశ్లేషించడం ద్వారా ఈ వ్యవస్థలో పాల్గొన్న ఇతర వ్యక్తుల వివరాలను సేకరించనుంది.

## నీరు, విద్యుత్ పొదుపుపై చైతన్యం కల్పించాలి

హైదరాబాద్, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య):

నీరు, విద్యుత్ పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించేలా యువ కళాకారులు తమ సృజనాత్మకతను ఉపయోగించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నీరు, విద్యుత్‌ను అవసరమైన మేరకే వినియోగిస్తూ పొదుపు పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్' అవార్డుల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువ కళాకారులు రూపొందించే లఘు చిత్రాలు, పాటలు ప్రజలపై ప్రభావం చూపగలవని, వాటి ద్వారా సామాజిక బాధ్యతతో కూడిన సందేశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో అక్టోబర్ నెలలోనే గతంలో ఎన్నడూ లేనంతగా విద్యుత్ డిమాండ్ పెరిగిందని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ పరిస్థితుల్లో విద్యుత్ వినియోగంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం లేని సమయంలో విద్యుత్ పరికరాలను ఆపివేయడం వంటి అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. నీటి వినియోగంలో నూ పొదుపు పాటించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. నీరు, విద్యుత్ వనరులను బాధ్యతాయుతంగా వినియోగించడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ అంశాలపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు యువ కళాకారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

తెలుగు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు, సామాజిక మాధ్యమాల్లో ప్రభావం చూపుతున్న వ్యక్తులు నీరు, విద్యుత్ పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చొరవ తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి కోరారు. సినీ ప్రముఖులు, యువ కథానాయకులు, సామాజిక మాధ్యమాల ద్వారా పెద్ద సంఖ్యలో ప్రజలకు చేరువయ్యే వ్యక్తులు ఇచ్చే సందేశాలు సమాజంపై ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. ప్రజల్లో మంచి అలవాట్లను పెంపొందించేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపు వంటి అంశాలను సృజనాత్మకంగా ప్రజలకు వివరించడం ద్వారా సామాజిక మార్పునకు దోహదపడవచ్చని తెలిపారు. ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్' పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులను అందజేశారు. లఘు చిత్రాలతో పాటు ప్రభుత్వ పథకాలపై రూపొందించిన పాటల విభాగాల్లో ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన వారిని నగదు ప్రోత్సాహకాలు, జ్ఞాపికలతో సత్కరించారు. యువతలోని సృజనాత్మక ప్రతిభను వెలికితీయడంతోపాటు సామాజిక అంశాలపై అవగాహన పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువ చిత్రకారులు, దర్శకులు తమ ప్రతిభను సమాజానికి ఉపయోగపడే అంశాలపై కేంద్రీకరించాలని ఈ సందర్భంగా సూచించారు. అవార్డుల ప్రదానోత్సవం శిల్పకళా వేదికలో సందడిగా సాగింది. ముఖ్యమంత్రి పిలుపునకు స్పందించి ముందుకొచ్చిన యువ కథానాయకుడు విజయ్ దేవరకొండను భట్టి విక్రమార్క అభినందించారు.

## గోదావరి–కావేరీ అనుసంధానంతో తెలంగాణకు ముప్పు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహరిస్తోందని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, ఆంధ్రప్రదేశ్ చేపట్టే ప్రాజెక్టుల విషయంలో ముందుగానే అప్రమత్తమై అభ్యంతరాలు తెలియజేయాలన్నారు. గతంలో బనకచర్ల ప్రతిపాదనపై పలుమార్లు హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం తగిన రీతిలో స్పందించలేదని ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన నీటి వాటా, భవిష్యత్తులో సాగునీటి అవసరాలు, రాష్ట్రంలోని ప్రాజెక్టుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. గోదావరి నుంచి ఇతర నదీ పరివాహక ప్రాంతాలకు నీటిని తరలించే ప్రతిపాదనలపై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్రంతో చర్చించి తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలగకుండా చూడాలని కోరారు. రాష్ట్రంలో సాగునీటి నిర్వహణ, రిజర్వాయర్లలో నీటి నిల్వలు, పంటలకు నీటి సరఫరా అంశాలపైనా హరీశ్‌రావు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇప్పటికే జలాశయాల్లో తగినంత నీటి నిల్వలు లేని పరిస్థితి ఉందని, రైతులకు సాగునీరు అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని తొమ్మిది నెలలుగా హెచ్చరించినప్పటికీ ముందస్తు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. దేవాదుల ఎత్తిపోతల పథకంలో పది మోటార్లు నడపాల్సిన చోట మూడు మోటార్లనే ఎందుకు నడుపుతున్నారని ప్రశ్నించినట్లు తెలిపారు. అన్ని మోటార్లను సమర్థంగా వినియోగించి ఉంటే చెరువులు, చెక్‌డ్యాంలు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు పెరిగేవని, వరంగల్ ప్రాంతంలో సాగునీటి ఇబ్బందులు కొంతవరకు తగ్గేవని ఆయన అభిప్రాయపడ్డారు. శ్రీశైలం జలాశయంలో నీరు ఉన్నప్పటికీ అవసరమైన స్థాయిలో ఎత్తిపోతలు చేపట్టలేదని, కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోనూ మోటార్ల నిర్వహణపై ప్రశ్నలు లేవనెత్తారు. నీటి నిర్వహణలో లోపాల వల్లే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ కంటే తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ అక్కడ పంటల సాగుకు విరామం ప్రకటించలేదని, తెలంగాణలో మాత్రం పంటలు వేయవద్దని సూచించే పరిస్థితి ఏర్పడిందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. నీటి నిర్వహణలో ప్రభుత్వ నిర్ణయాలు రైతుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. నీటిని కొనుగోలు చేయడం సాధ్యం కాదని ముఖ్యమంత్రి చెబుతున్నప్పుడు, అందుబాటులో ఉన్న జలాలను సమర్థంగా వినియోగించడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ నీటి హక్కులను పరిరక్షించడంతోపాటు సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, ఎత్తిపోతల పథకాల సామర్థ్య వినియోగం, రిజర్వాయర్లలో నీటి నిల్వల పెంపుపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. గోదావరి–కావేరీ అనుసంధాన ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని వెల్లడించాలని, తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉండే నిర్ణయాలను అడ్డుకోవాలని కోరారు. కాగా, ఈ అంశాలపై హరీశ్‌రావు చేసిన ఆరోపణలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా వెల్లడించే వివరణలు తెలియాల్సి ఉంది.

https://epaper.vaarthavedikasurya.com
PRGI NO: TGTEL/25/A0305
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





# యాదాద్రి భువనగిరి

## మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



భువనగిరి టౌన్, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య):

భువనగిరి విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ) ను కలిసి వినతి పత్రం అందజేశారు. వాతావరణ మార్పుల కారణంగా ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షాలు సకాలంలో కురవకపోవడం, విద్యుత్ వినియోగం పెరగడం వంటి పరిస్థితుల నేపథ్యంలో రైతులు, గృహ, వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కోరారు. ఈ మేరకు ఆయన విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ)ను కలిసి ప్రస్తుత పరిస్థితులను వివరించారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ నేపథ్యంలో ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించి, విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించాలని విద్యుత్ సిబ్బందికి సూచించాలని కోరారు. రైతులు, గృహ వినియోగదారులు, వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కోకుండా విద్యుత్ సరఫరా విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకుడు మహమ్మద్ బబ్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు కేసుల్లో నేర నిరూపణ శాతం పెంచాలి

### పెండింగ్ సమన్ల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలి

### పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఆదేశం



భువనగిరి టౌన్ అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య):

కోర్టు కేసుల్లో నేర నిరూపణ శాతం పెంచేందుకు పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ సూచించారు. పెండింగ్‌లో ఉన్న సమన్లను త్వరితగతిన పరిష్కరించి, కేసుల విచారణలో పురోగతి సాధించాలని ఆదేశించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి డీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ అధ్యక్షతన కోర్టు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ల వారీగా కోర్టు కేసుల పురోగతి, ఈ–సమ్మన్ల అమలు, ఈ–సాక్ష్యా నివేదికలు, సమన్ల అప్‌డేటింగ్, పెండింగ్‌లో ఉన్న సమన్ల వివరాలపై సమీక్ష నిర్వహించారు. రాజాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేశవ్ రెడ్డిని ఎస్పీ సన్మానించి అభినందించారు. అలాగే విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన సీడీఓ వీరారెడ్డిని ప్రశంసించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పాయింట్ బుక్స్‌ను క్రమం తప్పకుండా పరిశీలించాలని ఎస్పీ సూచించారు. ఎంఓ నేరస్థుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పునరావృత నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణతో పాటు డీఎస్పీలు, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు, టెక్ టీమ్ సిబ్బంది, సీడీఓలు, కోర్టు లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు

రామన్నపేట, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య)



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని, రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలతో అలంకరించిన బతుకమ్మలతో కోర్టు ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి మండల న్యాయ సేవా సమితి చైర్మన్ శ్రీమతి జి. సబిత హాజరయ్యారు. అలాగే ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎస్. షిరీష అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి వి. రత్నకుమారి , సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి శ్రీ డి. సత్తయ్య పాల్గొన్నారు. ఈ వేడుకల్లో రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.ఏ. మజీద్ బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయస్థాన సిబ్బంది, పోలీసు అధికారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, పూల పండుగ విశిష్టతను చాటుతూ అందరూ కలిసి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను ఈ సందర్భంగా చాటిచెప్పారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయస్థాన సిబ్బంది, పోలీసు అధికారులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనడం ద్వారా పరస్పర స్నేహభావం, ఐకమత్యం, సోదరభావం మరింత బలపడింది. ఈ వేడుకలు ఆహ్లాదకరమైన వాతావరణంలో, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలిచాయి.03

# దొంగతనాలపై అప్రమత్తంగా ప్రజలు ఉండాలి

మోత్కూరు, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య):



బతుకమ్మ, దసరా పండుగల పురస్కరించుకొని అనేకమంది తమ స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు విహారయాత్రలకు వెళ్తుంటారని ఈ సమయంలో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు దొంగతనాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని మోత్కూరు ఎస్.ఐ. సతీష్ కుమార్ కోరారు.శనివారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంటి తలుపులు, గేట్లకు తాళాలు వేయాలని, ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు ప్రధాన ద్వారం, వెనుక ద్వారాలు, కిటికీలు,గేట్లను పూర్తి స్థాయిలోవేయాలన్నారు. బంగారం, వెండి ఆభరణాలు, నగదు,ఇతర విలువైన వస్తువులను ఇంట్లో బహిరంగంగా ఉంచకుండా సురక్షితమైన ప్రదేశంలో దాచుకోవాలని,వీలైతే సాధ్యమైనంత వరకు బ్యాంక్ లాకర్‌ను వినియోగించుసుకోవాలన్నారు తమ ఊరికి వెళ్తున్న విషయాన్ని నమ్మకమైన పొరుగువారికి బంధువులకు తెలియజేసి,వీలైనప్పుడు తమ ఇంటితో పాటు కన్నేయమని చెప్పాలని సూచించారు. ఇంటి బయట అవసరమైన లైట్లు,ఆటోమేటిక్ లైటింగ్, సి.సి.టి.వి. కెమెరాలు ఏర్పాటు చేసుకోండి సి.సి.టీవీ సక్రమంగా పనిచేస్తున్నదో లేదో ముందుగా తనిఖీ చేసుకోవాలన్నారు.ఇంటి మేడపై పడుకున్నా, కొద్దిసేపు బయటకు వెళ్లినా తలుపులు,గేట్లు పూర్తిస్థాయిలో లాక్ చేయాలని,ఇంట్లో ఎవరూ లేని విషయం బయటకు తెలిసేలా చేసే సూచనలను నివారించాలని కోరారు. తమ వీధిలో,కాలనీలో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు,వాహనాలు కనిపిస్తే వారి వివరాలను గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని,. వారిని ఎదుర్కోవడానికి ప్రయత్నించవద్దన్నారు. తాళాలను బయట కనిపించే ప్రదేశాలల్లో ,డోర్ మ్యాట్ కింద ఉంచవద్దని,ఇంటి తాళాలను ఇతరులకు సులభంగా అందుబాటులో ఉంచకూడదన్నారు. పెంపుడు కుక్కలు ఉన్నా, ఇతర భద్రతా ఏర్పాట్లు ఉన్నా వాటిపై మాత్రమే ఆధారపడకుండా తలుపులు, గేట్లకు తాళాలు వేయాలని సూచించారు. ఊరికి వెళ్లేటప్పుడు ఎప్పుడు వస్తున్నామని,వంటి వివరాలను బహిరంగంగా పోస్టు చేయవద్దన్నారు. అత్యవసర సమయంలో వెంటనే 112, సమీప పోలీస్ స్టేషన్‌కు 8712662510, 8712553732, 8712662812 నంబర్ల కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# పసల ఫౌండేషన్ కు అన్ని విధాలుగా సహకారం అందిస్తా

## ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు, అక్టోబర్ 17 ( వార్త వేదిక సూర్య):




సామాజిక సేవ గొప్ప సంకల్పంతో యువతను ప్రోత్సహిస్తున్న పసల ఫౌండేషన్ సంకల్పానికి తాను అన్ని విధాలుగా నిరంతరం సహకారం అందిస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మోత్కూరులో సేక్రేడ్ హార్ట్ ఉన్నత పాఠశాలలో పసల ఫౌండేషన్ యూత్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సామేల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పసల ఫౌండేషన్ జిల్లాలో భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి, నకిరేకల్, మోత్కూరు ప్రాంతాలలో యువతను ప్రోత్సహించడానికి క్రికెట్, రైతులకు విత్తనాలు, ఒంటరి మహిళ ,వితంతుల మహిళ ఆర్థికంగా తోడ్పాటు అందిస్తూ ముందుకు సాగుతున్న ఫౌండేషన్ పనితీరును అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి ముందు సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు నృత్య ప్రదర్శన బాగుందని, ఆ పాఠశాల విద్యార్థులను యజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. రాష్ట్రంలో ఎక్కడి లేనివిధంగా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ లో సన్న వడ్లకు క్వింటాకు 3,739 ధర పలుకుందని ఇప్పటికే 15 వేల ధాన్యం కొనుగోలు జరిందని, ఇంకా రెండు లక్షల నలభై వేల ( 2,40) బస్తాలు నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎల్ ని ఓ. ప్రభావం ఉన్నప్పటికీ నియోజకవర్గంలో ఒక్క మోత్కూరు మినహా మిగతా 8 సంపూర్ణంగా నీరు అందిందన్నారు. రానున్న రబీ పంటలకు నీటి ఎద్దడి దృష్టిలో పెట్టుకొని వరి కాకుండా ప్రత్యా మాయం దృష్టిలో పెట్టుకొని నిద్ర పంటలు వేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ దేశ,విదేశాలలో పసల ఫౌండేషన్ యువతను ప్రోత్సహించేందుకు కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు రైతు,విద్యను ప్రోత్సహించేందుకు జన్మనిచ్చిన నల్లగొండ జిల్లా నుంచే రుణం తీర్చుకోవడానికి పసల ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. నేటి పేదరికంలో ఉన్న విద్యార్థి, యువతను వెన్నంటి ఉండి ప్రోత్సహించాలని,ఈ ఫౌండేషన్ కు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాజకీయాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ... ఫౌండేషన్ నిర్వాహకులు తాము అనుకున్న లక్ష్యాలను మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి స్ఫూర్తితో ఈ సేవలను రాష్ట్రవ్యాప్తంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రముఖ సినీ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ ,పసల ఫౌండేషన్ వ్యవస్థాపకులు పసల విక్రమ్ సాగర్, సీఈవో మాదాసు అర్జున్ మున్సిపల్ చైర్ పర్సన్ గద్దం స్వప్న సోమనర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్, బద్దం నాగార్జున రెడ్డి, మాజీ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్,కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్,సుంకిశాల అనిల్ బందెల రవి ఫౌండేషన్ ప్రతినిధులు ధర్మారపు వెంకటయ్య,పసల మరియన్న తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

## సిపిఎం డిమాండ్

మోత్కూరు, అక్టోబర్ 17 ( వార్త వేదిక సూర్య):



వర్షబావంతో నష్టపోతున్న రైతులను ఆదుకునేందుకు మోత్కూరు మండలాన్ని కరువు మండలంగా ప్రటించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మోత్కూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్.ఐ..సుమన్ కి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోత్కూరు మండలం సాదారణ కంటే 20% శాతం తక్కువ వర్షపాతం నమోదు కావడంతో తీవ్రమైన నీటి వసతి లేక కరువు పరిస్థితులను ఎదుర్కొంటుందన్నారు. బావులు బోరుబావులలో నీరు అడుగంటి పంటపొలాలు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు లేక పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ఎకరాకు వరికి రూ 30 వేలు, పత్తిపంటలకు 50 వేలు, కూరగాయలు ఇతర పంటలకు రూ 20 వేల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు కోతలు లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని, గ్రామీణ పట్టణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్య ఏర్పడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఉపాధి కరువై రైతులు వ్యవసాయ కూలీలు పనులు లేక వలస వెళ్ళకుండా ఉపాధి పనులను విస్తరించాలని కోరారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులతో సర్వే నిర్వహించి మోత్కూరును కరువు మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పానుగుళ్ళ రమేష్, కందుకూరి నర్సింహ్మా, గుండు లక్ష్మి, ఎండీ అబ్బాస్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి బట్టల పంపిణీ

బీబీనగర్ మండల్ అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య)



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల్ రాఘవపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో దసరా పండుగను పురస్కరించుకొని గ్రామపంచాయతీ సిబ్బందికి బట్టలు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్ ఉప సర్పంచ్ సిలువేరు కవిత మహేష్ వార్డు సభ్యులు తోరుపు నూరి రవి న్యాలా పట్ల అజయ్ గుంటిమీది విజయలక్ష్మి గ్రామపంచాయతీ కార్యదర్శి కవిత పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అమ్మవారు రూపలంకరణ

బీబీనగర్ మండల్ అక్టోబర్ 17(వార్త వేదిక సూర్య)



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో శ్రీ తుల్జా భవాని ఉత్సవ కమిటీమండల మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి గోలి ప్రణతా పింగళి రెడ్డి దంపతులు అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ ప్రధాన కార్యదర్శి పేర బోయిన బసవరాజు యాదవ్ బీబీనగర్ గ్రామ వార్ సభ్యులు మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ

బీబీనగర్ మండల్ అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య)



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ కడెం పాండు రంగం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగిన ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్ గ్రామ కార్యదర్శి సుభాషిని జిపిఓ కే శ్రీనివాస్ వార్డ్ మెంబర్స్ కనక బోయిన శ్రీకాంత్ మంద భాస్కర్ నాయకులు పెంట పోయిన వేణు కడెం కిరణ్ బొడ్డు భాస్కర్ ఎరు కల శ్రీనివాస్ గౌడ్ ఇటుక పల్లి నరేష్ రేషన్ డీలర్స్ మంద నరేష్ బసవయ్య గ్రామపంచాయతీ కారోబార్ నాంపల్లి భాస్కర్ హేమలత పాల్గొన్నారు.

# విద్యతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

## ఎమ్మెల్యే మందుల సామేలు.

### ధర్మారం గ్రామంలో పాఠశాల ప్రహరి గోడకు శంకుస్థాపన

అడ్డగూడూరు, అక్టోబర్ 17(వార్తా వేదిక సూర్య)



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు సాధ్యమని, నిరుపేద కుటుంబాల పిల్లలు కూడా ఉన్నత స్థాయికి చేరాలంటే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడానికి తల్లిదండ్రుల కృషి ఎంతో అవసరం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తుందని, ఇప్పటికే మండలంలో రూ 7.5. కోట్లతో అడ్వా న్సుడు టెక్నాలజీ సెంటర్ ప్రారంభానికి శంకుస్థాపన జరిగిందని అన్నారు. ధర్మారం పాఠశాలలో ప్రహరి తో పాటు అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, ఏసీ డిజిటల్ గదులు, లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీనిచ్చారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించి, ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల మేరీ ఆనందు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, నాయకులు తుమ్మల వినోద్ రెడ్డి, పూలపల్లి సోమిరెడ్డి, వల్లంబట్ల రవీందర్, బొమ్మగాని లక్ష్మయ్య, నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి: 2
సంచిక: 150
ఆదివారం
18 అక్టోబర్, 2026

# స్వర్ణగిరిలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**ధాన్యలక్ష్మి అమ్మవారికి సహస్ర కుంకుమార్చన.. అంగరంగ వైభవంగా స్వామివారి నిత్య కల్యాణోత్సవం**

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 17 వార్త వేదిక సూర్య



యాదాద్రి భువనగిరి జిల్లాలోని స్వర్ణగిరి దివ్యక్షేత్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఏడవ రోజు శ్రీ పద్మావతి అమ్మవారిని ధాన్యలక్ష్మి దేవిగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. వైదిక సంప్రదాయాన్ని అనుసరిస్తూ అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, అర్చనలు నిర్వహించారు. అమ్మవారికి సహస్ర కుంకుమార్చన సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారికి సుప్రభాత సేవతో నిత్య కైంకర్యాలు ప్రారంభమయ్యాయి. అనంతరం గోపృష్ట దర్శనం నిర్వహించారు. స్వామివారి నిత్యారాధన కోసం బంగారు బావి నుంచి సువర్ణ బిందెతో తీర్థాన్ని తీసుకొచ్చి, వేదమంత్రాల నడుమ సమర్పించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల మధ్య సుగంధభరిత పుష్పమాలలతో తోమాల సేవ నిర్వహించారు. స్వామివారిని స్వర్ణాభరణాలు, పుష్పమాలలతో అలంకరించి సహస్రనామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.

### ధాన్యలక్ష్మి అమ్మవారికి విశేష పూజలు

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ పద్మావతి అమ్మవారికి నవకలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం ధాన్యలక్ష్మి దేవిగా అలంకరించి అష్టలక్ష్మి మండపంలో కొలువుదీర్చారు. శ్రీ సూక్త హవనం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. సాయంత్రం అమ్మవారిని పల్లకిలో ఆసీనులను చేసి ఆలయ తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. తిరువీధి ఉత్సవం అనంతరం సహస్ర దీపాల కాంతుల మధ్య ఊయల సేవ నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అర్చక స్వాములు వేదమంత్రాలతో పూజలు నిర్వహించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. సహస్ర దీపాలంకార సేవతో పాటు జలనారాయణ హారతి వేడుకగా నిర్వహించారు.

### అంగరంగ వైభవంగా నిత్య కల్యాణోత్సవం

ఉదయం 10:30 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారి నిత్య కల్యాణోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామివారిని పట్టు పీతాంబరాలు, సుగంధభరిత పుష్పమాలలతో అలంకరించి వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ కల్యాణ వేడుకను జరిపించారు. కల్యాణోత్సవాన్ని తిలకించిన భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

### మూడు వేల మందికి అన్నప్రసాద వితరణ

స్వర్ణగిరి దివ్యక్షేత్రంలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న నిత్యాన్నప్రసాద వితరణలో భాగంగా శనివారం సుమారు 3,000 మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, సేవల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

---

## 8వ వార్డు సమగ్ర అభివృద్ధే లక్ష్యం

**ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి: కౌన్సిలర్ షేక్ తాహేరా బబ్లు**



భువనగిరి టౌన్, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య)

భువనగిరి 8వ వార్డులో పురపాలక ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరిస్తూ, వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమని కౌన్సిలర్ షేక్ తాహేరా బబ్లు తెలిపారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. వార్డులోని రత్న కాలనీతో పాటు మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, వీధి దీపాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కూడళ్లలో నెలకొన్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేద కుటుంబాలకు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రజలతో మమేకమవుతూ ప్రతి కుటుంబాన్ని పలకరించి, వారి అవసరాలను తెలుసుకుంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. వార్డు సమగ్ర అభివృద్ధికి సహకరిస్తున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, సహచర వార్డు సభ్యులు, ప్రజలు, అధికారులకు కౌన్సిలర్ షేక్ తాహేరా బబ్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ వార్డు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావుల రమ, కర్నాటి భాగ్యలక్ష్మి, పోకల రాణి, పోకల భాగ్య, రావుల సుభద్ర, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవికి కుంకుమార్చన

చౌటుప్పల్ అక్టోబర్ 17 వార్త వేదిక సూర్య

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం ఆవరణలో 37 వ వార్షిక శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని శనివారం దేవస్థానం లో అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో గోశిక రవి – శ్రీలత దంపతుల సౌజన్యంతో చేనేత పట్టు వస్త్రంతో అలంకరించి మహిళా భక్తులచే కుంకుమార్చన కార్యక్రమం తదుపరి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గోస్క వినయ్ కుమార్, చేనేత సహకార సంఘం అధ్యక్షులు బడుగు మోహన్ బాబు, పిల్లలమర్రి మధుసూదన్ 19 వ వార్డు కౌన్సిలర్, మాజీ ఎంపీటీసీ పెద్ది కృష్ణ విచ్చేసి అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. దుర్గాదేవి ఉత్సవ కమిటి అధ్యక్షులు గోలి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు బడుగు జయప్రకాష్ , ఉపాధ్యక్షులు నోముల రఘునాథ్, గోశిక బాలాజీ , శ్రీమతి గోశిక చంద్రకళ నరసింహ, కోశాధికారి బడుగు సుజాత నరసింహ, సాంస్కృతిక కార్యదర్శి బడుగు క్రాంతి కుమార్, ప్రచార కార్యదర్శి కర్నాటి జనార్దన్, సమన్వయ కార్యదర్శులు బాల్యం అనిల్ కుమార్, గుర్రం సంతోష్ కుమార్ మరియు, దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు కందగట్ల బిక్షపతి, బడుగు లక్ష్మయ్య, శ్రీ చిక్క నర్సింహ, బడుగు శ్రీరాములు , గుర్రం వెంకటేశం, వనం ధనుంజయ, గుర్రం పాండురంగ, గోశిక నరసింహా, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు గోశిక శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కాటబత్తిని భీమయ్య, దుర్గా మాతృమండలి ప్రముఖ్ శ్రీమతి బడుగు సావిత్రి మరియు శ్రీ భావనాఋషి కళానికేతన్ కార్యవర్గ సభ్యులు, శ్రీ దుర్గా ఉత్సవ కమిటీ పూర్వ అధ్యక్షులు, చేనేత పారిశ్రామిక సంఘం, చేనేత కార్మిక సంఘం, దుర్గా మాతృ మండలి సభ్యులు మరియు భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయి బృందావనం నుండి పాదయాత్ర

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య)



మండలంలోని దేశ్ముఖి సాయి బృందావనం నుండి యాదగిరిగుట్ట వరకు విశ్వశాంతి సాయి సేవ ప్రచార సమాజ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘంటా నారాయణ స్వామీజీ శనివారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సద్గురు సాయి నాధుడి బోధనలు విశ్వవ్యాప్తం చాటి చెప్పాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాతిక భావనను అలవర్చుకోవాలని సూచించారు. సాయి బృందావనాన్ని దక్షిణ షిరిడిగా

## డంపింగ్ యార్డ్ జీవో నెం.20ను రద్దు చేయాలి

**ఈకో టౌన్ ప్రాజెక్టును ఉపసంహరించుకోవాలి: సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ్మ**



భువనగిరి, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య)

పోచంపల్లి మండలం పిల్లాయిపల్లిలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం.. జీవో రద్దు చేసే వరకు పార్టీలకతీతం గా పోరాటం పిల్లాయిపల్లి: బండరావిరాల గ్రామంలో ప్రతిపాదించిన చెత్త డంపింగ్ యార్డ్ (ఈకో టౌన్ ప్రాజెక్టు)ను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఇందుకు సంబంధించిన జీవో నెం.20ను బేషరతుగా రద్దు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు అమలైతే స్థానిక ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయం, జీవనాధారాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామపంచాయతీ కార్యా లయం వద్ద సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు గూడూ రు బుచ్చిరెడ్డి అధ్యక్షతన చెత్త డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలని కోరుతూ రౌండ్ టేబుల్ సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కొండమడుగు నర్సింహ్మ మాట్లాడుతూ.. జవహ ర్‌నగర్, దమ్మాయిగూడ ప్రాంతాల్లో చెత్త డంపింగ్ యార్డు ల వల్ల ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. చెత్త నుంచి వెలువడే విషపూరిత మురుగునీరు భూగర్భ జలాలను కలుషితం చేసే ప్రమాదం ఉందని, దుర్వాసన, విషవాయువుల వల్ల ప్రజలు శ్వాసకోశ, చర్మ సంబంధిత వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని పేర్కొ న్నారు. ఈగలు, దోమల వ్యాప్తితో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల వ్యవసాయ భూములు, పశుపోషణ దెబ్బతినడంతో పాటు పంట దిగుబడులు తగ్గి రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ ప్రభావంతో భూముల విలువలు పడిపోయే అవకా శం ఉందని, రైతులు భూములను విక్రయించుకోవడం, బ్యాంకు రుణాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. దుర్వాసన, కాలుష్యం కారణంగా పాఠశాలల్లో విద్యార్థుల చదువుకు ఆటంకం కలిగే అవకా శం ఉందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి హాని కలిగించే ఈ ప్రాజెక్టును ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

### జీవో నెం.20ను రద్దు చేయాలి

సీపీఎం మాజీ డివిజన్ కార్యదర్శి, పిల్లాయిపల్లి మాజీ సర్పంచ్ గూడూరు అంజిరెడ్డి మాట్లాడుతూ.. బండరావిరాల, పరిసర గ్రామాల్లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు సంబంధించిన జీవో నెం.20ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరారు. జనావాసాలు, వ్యవసాయ భూములు, చెరువులకు దూరంగా ఉన్న ప్రాంతాల్లో శాస్త్రీయ పద్ధతులు, ఆధునిక సాంకేతికతతో వ్యర్థాల నిర్వహణ చేపట్టాలని సూచించారు. సహజ వనరులు, భూగర్భ జలాలు కలుషితం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొంటూ, జీవో నెం.20 రద్దు చేసే వరకు పార్టీలకతీతంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో పాల్గొన్నవారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గ్రామ సర్పంచ్ పెరమల్ల మహాలక్ష్మి దానయ్య, సింగిల్ విండో చైర్మన్ కళ్లం రాఘవరెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అందెల హరీష్, పత్తి బిక్షపతి, రంగ విశ్వనాథం, ఎం. సత్తయ్య, కే. శంకర్, ప్రతాప్ రెడ్డి, లింగాల నరసింహ, ప్రభాకర్, నరసింహారెడ్డి, టి. బాబు, ఏ. అంజయ్య, కిష్టయ్య, జి. నాగభూషణం, మల్లయ్య, ఎన్. లింగస్వామి, బి. బిక్షపతి, యాదయ్య, మల్లారెడ్డి, కే. ఆంజనేయులు, డి. వెంకటేశం, బి. బాలరాజు, కే. బాల్ నర్సింహ, కే. అశోక్, ఏ. నర్సింహ, మాల్యాద్రి రెడ్డి, గంగారెడ్డి, ఏ. హరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గుడిసెకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యం



**ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

ఆలేరు, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన ఆలేరు నియోజకవర్గ స్థాయి కార్యక్రమంలో గుడిసెల్లో నివసిస్తున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటామని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు తదితర సమస్యలు ఉన్నవారు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. "నేను కేవలం ఎమ్మెల్యేను మాత్రమే కాదు.. మీ మనిషిని, మీ ఇంటి బిడ్డను, మీ తమ్ముడిని. మీకు ఏ సమస్య వచ్చినా నన్ను అడగవచ్చు. పేదల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటా" అని బీర్ల అయిలయ్య స్పష్టం చేశారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవితం అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. సొంత ఇంటి కల నెరవేరుతున్న నేపథ్యంలో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఆలేరు, యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్లు జనగాం ఉపేందర్ రెడ్డి, చీర శ్రీశైలం, నాయకులు మదార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

## వాట్సప్ గ్రూప్ ఆర్థిక చేయూత



మోత్కూరు, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య) :

మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన ఎడ్ల శేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతునికి భార్య నవ్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.ఇంటి పెద్దదిక్కును కోల్పోవడంతో ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా మన మోత్కూర్ వాట్సప్ గ్రూప్ ని ఆశ్రయించగా ,దాతలు ,సభ్యుల సహకారంతో అందించిన రూ.24 వేల చెక్కును శనివారం ఆ గ్రూప్ సభ్యులు స్వయంగా అందజేశారు. మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ సుమారు 300 కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి రాష్ట్రంలోనే ముందంజలో ఉందని గ్రూప్ సేవలను పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య,మాజీ కో ఆప్షన్ సభ్యులు గనగాని నర్సయ్య,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్ధం నాగార్జున రెడ్డి,ఆర్యవైశ్య, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు మొగుల్లపల్లి సోమయ్య,పోచం భిక్షపతి,గీత సొసైటీ అధ్యక్షుడు మొరిగాల సురేష్,వాట్సాప్ గ్రూప్ ప్రతినిధులు ధబ్బేటి సోంబాబు, ఎం డి షాకీర్,కూరేళ్ల వెంకట్, మొరిగాల శ్రీను,కోమటి జనార్దన్,అవిశెట్టి కిరణ్,మధు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



వలిగొండ, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య):

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సలిగంజి పృథ్వి, జిపిఓ పరుశురాం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పృధ్వి మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ సరుకులను మరింత సులభంగా అందించే విధంగా ప్రభుత్వం స్మార్ట్ కార్డులను అమలు చేసిందని అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోలబోయిన లింగస్వామి, రేషన్ డీలర్ వల్లమల్ల రత్నయ్య, వార్డ్ మెంబర్స్ పాలకూర్ల బాలమ్మ, గాజుల లక్ష్మమ్మ, నీలం నరేష్, మేడి కుమార్, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన

మోత్కూరు, అక్టోబర్ 17 ( వార్త వేదిక సూర్య);



మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ లో శ్రీ దుర్గ భవాని యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శనివారం దుర్గమ్మ మహాలక్ష్మి దేవి అవతారం లో భక్తులకు దర్శనం ఇచ్చింది. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భవాని మాలదారులు కూరెళ్ల రాజశేఖర్, నరేష్ ,ఉదయ్ ,అర్జున్, రామ్ చరణ్ ,పందు భక్తులుకూరెళ్ళ అపర్ణ ,బదుల అండాలు, మందుల రష్మిక ,మేడి సైదమ్మ, కూరెళ్ళ ఉమ , ఐలమ్మ ,స్రవంతి,గీత,నర్సమ్మ, పులిగిల్ల సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అవతారంలో దుర్గాదేవి

భూదాన్ పోచంపల్లి అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య)



దుర్గా దేవి శరనవ రాత్రో త్సవాల్లో భాగంగా శనివారం దుర్గాదేవి మహాలక్ష్మి అ వ తార ంగా భక్తులకు దర్శనం ఇచ్చారు. మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపం వద్ద యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల రేణుక శంకరయ్య, ఉప సర్పంచ్ రమావత్ రాజు, గ్రామ సెక్రెటరీ సుభద్ర జ్యోతి, మాజీ ఉపసర్పంచ్ మండల నరసింహ, వార్డు మెంబర్లు మంచాల హరికృష్ణ, మైల శ్రీశైలం ,రమావత్ ధర్మ, మేకల మహేందర్ రెడ్డి , బంటు రమేష్, శూల నాయక్ , మైల వెంకటేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

https://epaper.vaarthavedikasurya.com
PRGI NO: TGTEL/25/A0305
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## యాదాద్రి భువనగిరి

### ఘనంగా సామ జన్మదిన వేడుకలు



భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 17 ( వార్త వేదిక సూర్య)

మండలంలోని ధర్మారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ సామ రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం భూదాన్ పోచంపల్లిలో ఘనగ నిర్వహించారు. ఆయనకు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, సిద్ధ గొని లింగస్వామి, పరమేష్, కాటంరాజు, సుర్వి శివ గౌడ్, మచ్చ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

### నవీన్, ప్రవీణ్ ల ఘన అన్నవితరణ



ఆత్మకూరు (ఎం), అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య):

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో భవానీ మాలధారులకు అన్నవితరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.గ్రామానికి చెందిన ఘర్షకోట నవీన్, ప్రవీణ్ ల ఆధ్వర్యంలో అమ్మవారి మాల ధరించిన భవానీ స్వాములకు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భవానీ స్వాములు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మాలధారులకు సేవ చేయడం ఎంతో పుణ్యఫలమని, అమ్మవారి దివ్య ఆశీస్సులు గ్రామానికి ఎల్లప్పుడూ లభించాలని నిర్వాహకులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక భవానీ స్వాములు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### నిరంతర విద్యుత్ సరఫరా అందించాలి



భువనగిరి టౌన్ అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య)

భువనగిరి నియోజకవర్గంలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా పరిస్థితులపై ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమావేశమైన ఆయన, గ్రామాల్లో విద్యుత్ సరఫరా తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రైతులకు వ్యవసాయ అవసరాల నిమిత్తం విద్యుత్ కోతలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కడైనా విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించాలని అధికారులకు స్పష్టం చేశారు. రైతులు, ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్

గచ్చిబౌలి నివాసంలో మర్యాదపూర్వక భేటీ..

రాజీవ్ గాంధీ జీవిత చరిత్ర పుస్తకం బహూకరణ



భువనగిరి టౌన్ అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య)

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. గచ్చిబౌలిలోని ఎంపీ నివాసంలో జరిగిన ఈ భేటీలో భాగంగా, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీకి అత్యంత సన్నిహితులైన డి.పి. రాయ్ రచించిన రాజీవ్ గాంధీ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రమోద్ కుమార్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల రమేష్, చామల యువసేన సభ్యుడు మహమ్మద్ అతహర్, నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

# 15 ఏళ్ల చీకట్లకు తెర

### పోతిరెడ్డిపల్లిలో పునరుద్ధరించిన హైమాస్ట్ లైట్లు

ఆత్మకూరు (ఎం), అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య):



భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పోతిరెడ్డిపల్లి గ్రామం నడిబొడ్డున గత 15 సంవత్సరాలుగా వెలుగులకు దూరమై మూతపడిన హైమాస్ట్ లైట్లను శనివారం సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్ ప్రత్యేక చొరవతో పునరుద్ధరించారు. సర్పంచ్ ఆధ్వర్యంలో మరమ్మతులు పూర్తి చేసి లైట్లను వెలిగించడంతో, గ్రామం నడిబొడ్డు వెన్నెలను తలపించేలా విద్యుత్ కాంతులతో మెరిసిపోయింది. దశాబ్ద కాలానికి పైగా ఎదురుచూస్తున్న వెలుగులు మళ్లీ రావడం పట్ల గ్రామస్థులు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగుల ఆనంద్ యాదవ్, మాజీ సర్పంచ్ మక్తాల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మంచోజు అమరేంద్ర చారి, విజయ డైరీ చైర్మన్ ఎడమ మోహన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కడకంచి రామ నర్సయ్య, వార్డు మెంబర్ ఇంద్రాల అంజయ్య పాల్గొని లైట్ల పునరుద్ధరణను అభినందించారు.అలాగే కాంగ్రెస్ నాయకులు మెట్టు అంతిరెడ్డి, మెట్టు భాస్కర్ రెడ్డి, మక్తాల రమేష్, కడకంచి కుమార్, మెట్టు శేఖర్ రెడ్డి, మక్తాల నరసయ్య, యమగాని రాజయ్య, నాగుల సందీప్ యాదవ్, కొలిచెలిమి బిక్షం, నాగుల పూర్ణచందర్, రాజు తదితరులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల మానసిక ఉల్లాసానికి బతుకమ్మ వేడుకలు

### మహిళలకు అండగా సఖి వన్‌స్టాప్ సెంటర్ సేవలు

యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య):



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని సార్ప్, సఖి సపోర్ట్ ఎన్జీఓ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమేల అన్నారు. జిల్లా హౌసింగ్ బోర్డు వాటర్ ట్యాంక్ సమీపంలోని శనివారం దుర్గా మాత ఆలయం ఎదుట సార్ప్, సఖి సపోర్ట్ ఎన్జీఓ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించి ఆమె మాట్లాడారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ ఆడటం మహిళల్లో ఆనందాన్ని నింపడంతోపాటు మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. సఖి కేంద్రం కోఆర్డినేటర్ వినీల మాట్లాడుతూ.. జిల్లా సంక్షేమ అధికారి పర్యవేక్షణలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో సఖి వన్‌స్టాప్ సెంటర్ గత ఆరేళ్లుగా మహిళలకు సేవలందిస్తోందన్నారు. బాధిత మహిళలకు ఆశ్రయం, రక్షణ, పోలీసు, న్యాయ, వైద్య సహాయం అందిస్తున్నట్లు వివరించారు. అత్యవసర సమయంలో మహిళలు 181 హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.10వ వార్డు కౌన్సిలర్ నరేష్ సఖి కేంద్రం సేవలను అభినందించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయురాలు ఉపేంద్ర, సార్ప్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కవిత, సఖి కేంద్రం న్యాయవాది సుమలత, కౌన్సిలర్ లావణ్య, కేస్ వర్కర్లు రామ, మంజు, వరలక్ష్మి , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ



బీబీనగర్ అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య)

యాదాద్రి భువనగిరి జిల్లా మండల్ మహాదేవపూర్ గ్రామంలో సర్పంచ్ దండెం అనిత ప్రభాకర్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఆఫీసర్ జిపిఓ మౌనిక ఉప సర్పంచ్ చెవుల భవాని కర్ణాకర్ రెడ్డి గారు వార్డు సభ్యులు మునిగాల కృష్ణ గారు గ్రామపంచాయతీ సెక్రటరీ కిషోర్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు పచ్చిమట్ల పుష్ప మాజీ వార్డు సభ్యురాలు వెంగళ భాగ్యమ్మ, వి బి కే దండెం పుణ్యవతి మహిళా సంఘం అధ్యక్షురాలు సప్పిడి పావని దేవరకొండ రమేష్ గాండ్ల బిక్షపతి రేషన్ డీలర్ సంగీతం మల్లేష్ రాము శ్రీను మహేందర్ మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాలు త్వరలోనే ప్రారంభిస్తాం

జూలూరు పిఎసిఎస్ చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి



భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య)

దసరా పండుగ తర్వాత వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని జూలూరు పిఎసిఎస్ చైర్మన్ కళ్ళెం రాఘవరెడ్డి తెలిపారు. శనివారం భూదాన్ పోచంపల్లి మండలం జూలూరు పిఎసిఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం మాట్లాడారు. రైతులు దళారులను ఆశ్రయించవద్దని , పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు ఆయన వెంట నాయకులు భూషణం, ఉన్నారు.

### కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్



భువనగిరి టౌన్ అక్టోబర్ 17: వార్త వేదిక సూర్య

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాన్ని ఆయనకు బహుకరించారు. రాజీవ్ గాంధీకి అత్యంత సన్నిహితులైన డీపీ రాయ్ రచించిన ఈ పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల రమేష్, చామల యువసేన సభ్యుడు మహమ్మద్ అతహర్, నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

### పండుగ వేళ పల్లెబాట పట్టిన వాహనాలు.



గూడూరు టోల్‌గేట్ వద్ద రద్దీ!

యాదాద్రి భువనగిరిఅక్టోబర్ 17(వార్త వేదిక సూర్య):

పండుగ నేపథ్యంలో పట్టణాల నుంచి సొంతూళ్లకు ప్రజలు పయనమవడంతో హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారి 163పై వాహనాల రద్దీ పెరిగింది. బీబీనగర్ మండలం గూడూరు టోల్‌గేట్ వద్ద వాహనాలు బారులు తీరాయి. కుటుంబ సభ్యులతో కలిసి పండుగను జరుపుకునేందుకు హైదరాబాద్ నుంచి గ్రామాలకు వెళ్తున్న వారితో రహదారులపై వాహనాల రాకపోకలు అధికమయ్యాయి. మరోవైపు జిల్లా కేంద్రం భువనగిరిలోనూ పండుగ సందడి నెలకొంది. పట్టణంలోని దుకాణ సముదాయాలు, ప్రధాన రహదారులు ప్రజల రాకపోకలతో కిటకిటలాడుతున్నాయి.

### రమణయ్య ఆశయ సాధనకు కృషి చేస్తాం

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య )

ఎర్రజెండా ఆశయాల సాధన కోసం చివరి వరకు పోరాడిన గంటేకంపు రమణయ్య ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఎం తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం భిక్షం, సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేశ్ పిలుపునిచ్చారు.శనివారం తిప్పర్తి మార్కెట్ యార్డులో గంటేకంపు రమణయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళితులపై దాడులకు వ్యతిరేకంగా, సమాన హక్కుల సాధన కోసం ఆయన పోరాడారని అన్నారు.



### పంచాయతీ కార్యదర్శి మృతి

చండూరు,అక్టోబర్17 (వార్త వేదిక సూర్య ):



చండూరు మండలం పుల్లెంల గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీపతి అంజయ్య (46) శనివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. విధులు ముగించుకుని బైక్‌పై స్వగ్రామమైన చల్మారెడ్డిగూడెం వెళ్తుండగా ఎస్ఎల్బీసీ సమీపంలో పంది అడ్డురావడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆయన అక్కడికక్కడే మృతిచెందారు. అంజయ్య మృతిపై సహచర ఉద్యోగులు, అధికారులు సంతాపం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

### ఘనంగా బతుకమ్మ సంబరాలు

మహిళల సాంస్కృతిక వైభవానికి ప్రతీక బతుకమ్మ

ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య )



నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్, ఆయన సతీమణి పూజా పవార్, మహిళా పోలీస్ సిబ్బంది, పోలీసు కుటుంబ సభ్యులు వేడుకల్లో పాల్గొన్నారు. రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయ పాటలు, ఆటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. మహిళల ఐక్యతను చాటిచెప్పే ఈ పండుగ మన సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందిస్తుందన్నారు. పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యుల సహకారం, త్యాగాలు ఎంతో విలువైనవని తెలిపారు. జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్బీ డీఎస్పీ మల్లారెడ్డి, ఉమెన్ పోలీస్ స్టేషన్ సీఐ మంజుల, మహిళా ఎస్ఐలు శ్రావణి, అఫ్రీన్, మమత, సీఐ నాగరాజు,ఆర్ఐలు సంతోష్, సూరపు నాయుడు, కళ్యాణ్ రాజ్, మహిళా సిబ్బంది, పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### ఆడపిల్లలను చదివించి ఎదగనిద్దాం

ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య )

మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి ప్రభుత్వాలను కోరారు. శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని కోర్టు ఎదుట ఉన్న మున్సిపల్ పార్కులో ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ఆమె మాట్లాడారు.ఆడపిల్లలను పుట్టనిద్దాం.. బతకనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం అనే నినాదంతో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు.

# అంబరాన్నంటిన 'రాచకొండ బతుకమ్మ' సంబరాలు!

**ఇవ్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కన్నులపండువగా బతుకమ్మ వేడుకలు**

**పూల శోభతో కళకళలాడిన చండూర్ పట్టణం**

**ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్న మహిళా లోకం**

**చండూర్, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య):**



తెలంగాణ సాంస్కృతిక వైభవానికి, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ చండూర్‌లో అంగరంగ వైభవంగా, పండుగ వాతావరణంలో సాగింది. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా ఇవ్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక పశువుల సంత ప్రాంగణంలో నిర్వహించిన 'రాచకొండ బతుకమ్మ వేడుకలు' అంబరాన్నంటాయి. తంగేడు, గునుగు, బంతి, చామంతి వంటి రంగురంగుల పూలతో మహిళలు ఎంతో కళాత్మకంగా బతుకమ్మలను తీర్చిదిద్దారు. సంప్రదాయ వస్త్రధారణతో ముస్తాబై వేడుకలకు విచ్చేసిన మహిళల కోలాహలంతో ప్రాంగణమంతా పులకించిపోయింది.

**ఘనంగా ఆటపాటలు.. పండుగ శోభ**

బతుకమ్మల చుట్టూ చేరి మహిళలు సామూహికంగా పాడిన గౌరమ్మ పాటలు, చప్పట్లతో చండూర్ పట్టణం మార్మోగింది. ప్రకృతిని పూజించే ఈ వేడుకలో చిన్నాపెద్దా అనే తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. పూల బతుకమ్మల అందాలు, మహిళల కేరింతలతో వేడుకల ప్రాంగణమంతా సరికొత్త శోభను సంతరించుకుంది.

**భావితరాలకు సంస్కృతిని అందించడమే లక్ష్యం:**

ఈ సందర్భంగా ఇవ్వి ఫౌండేషన్ చైర్మన్ ఇరిగ దిండ్ల భాస్కర్ మాట్లాడుతూ.. ప్రకృతితో మమేకమైన మన జీవన విధానాన్ని, అద్భుతమైన తెలంగాణ సంస్కృతిని భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. మహిళల్లో పరస్పర ఐక్యతాభావాన్ని పెంపొందించేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని, ఈ వేడుకలతో రాచకొండ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వరికుప్పల సురేష్, రావిరాల రాజేంద్రప్రసాద్, గంజి అశోక్, బండమీది కిరణ్ తో పాటు భారీ సంఖ్యలో మహిళలు, స్థానికులు

## ఐకేపీ వివోఏల సమస్యలు పరిష్కరించాలి



**ఉద్యోగ భద్రత కల్పించాలి.. కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలి**

**సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్**

**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య )**

ఐకేపీ గ్రామ సంఘ సహాయకులకు (వివోఏలకు) ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాన్ని నెలకు రూ.26 వేలు నిర్ణయించాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం తిప్పర్తి మండల కేంద్రంలో నిర్వహించిన ఐకేపీ వివోఏల మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాల అమలుతో పాటు మహిళా సంఘాల అభివృద్ధిలో వివోఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న వివోఏల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు.వివోఏలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, సెర్ప్ ద్వారా వేతనాలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో ఐకేపీ వివోఏల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు మంత్రాల మంగమ్మ, మండల అధ్యక్షురాలు ఎండీ రుమాన, సైదులు, నాగరాజు, యాదమ్మ, సునీత, సువర్ణ, స్రావంతి, జయమ్మ, లక్ష్మి , వసుమతి, రాణి, అశ్విని, అర్ణపూర్ణ, రమణ, సద్య, పరశురాములు, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



**సమ్మెకు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మద్దతు**

**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య )**

నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం) కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట గత ఐదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు ఆయన మద్దతు తెలిపి, సమ్మెలో పాల్గొని ప్రసంగించారు.గత 20 ఏళ్లుగా ప్రజలకు వైద్య సేవలందిస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని కోరారు. ప్రజారోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగులపై పని భారం అధికంగా ఉన్నప్పటికీ, అందుకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు చేస్తున్న డిమాండ్లు న్యాయమైనవని, ప్రభుత్వం వాటిని తక్షణమే పరిష్కరించాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల వేతనాలు పెంచి వారి జీవితాలకు భరోసా కల్పించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం చేస్తోందని విమర్శించారు. ఎన్‌హెచ్ఎం కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయడంతోపాటు వారు కోరుతున్న ఇతర న్యాయమైన డిమాండ్లను కూడా వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని భూపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. ఉద్యోగులకు ఎలాంటి సహకారం అవసరమైనా నల్లగొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేగా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రేగట్టే మల్లికార్జునరెడ్డి, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు లొడంగి గోవర్ధన్, మాజీ సర్పంచ్ కోట్ల జయపాల్‌రెడ్డి, కోట్ల అశోక్‌రెడ్డితోపాటు ఎన్‌హెచ్ఎం సంఘ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు



**- ఆసిఫాబాద్‌లో ఘనంగా పండుగ వేడుకలు**

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్, ప్రధాన న్యాయమూర్తి**

**- జిల్లా పోలీసు సూపరింటెండెంట్ హాజరు**

**- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా వేడుకలు**

**ఆసిఫాబాద్, అక్టోబర్ (వార్త వేదిక సూర్య)**

ఆసిఫాబాద్ జిల్లా కోర్టు కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కోర్టు కార్యాలయ ప్రాంగణంలో ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమం జరిగింది. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ పాల్గొన్నారు. వారితో పాటు పలువురు కోర్టు అధికారులు, సిబ్బంది హాజరై వేడుకల్లో భాగస్వాములయ్యారు. సంప్రదాయాలకు ప్రాధాన్యమిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమంతో కోర్టు కార్యాలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. బతుకమ్మ తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్పే పండుగగా ప్రజల జీవితాల్లో విశిష్ట స్థానం కలిగి ఉంది. పూలను అందంగా పేర్చి బతుకమ్మను రూపొందించడం, సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించడం ఈ పండుగలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. ఆసిఫాబాద్ జిల్లా కోర్టు కార్యాలయంలోనూ ఈ సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా వేడుకలను నిర్వహించారు. అధికారులు, సిబ్బంది కలిసి పండుగ కార్యక్రమంలో పాల్గొనడంతో కార్యాలయ ప్రాంగణంలో సందడి నెలకొంది.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ హాజరుకావడం విశేషంగా నిలిచింది. న్యాయ, పరిపాలన, పోలీసు విభాగాలకు చెందిన అధికారులు ఒకే వేదికపై బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కోర్టు కార్యాలయానికి చెందిన పలువురు అధికారులు, సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల తమ అనుబంధాన్ని చాటుకున్నారు. పండుగను అందరూ కలిసి నిర్వహించడం ద్వారా కార్యాలయంలో ఉత్సాహభరిత వాతావరణం కనిపించింది. తెలంగాణ పండుగలు రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తాయి. వాటిలో బతుకమ్మకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రకృతి, పూలు, సంప్రదాయాల సమ్మేళనంగా జరుపుకునే ఈ పండుగను వివిధ ప్రాంతాల్లో ప్రజలు ఉత్సాహంగా నిర్వహిస్తారు. ఆసిఫాబాద్ జిల్లా కోర్టు కార్యాలయంలో నిర్వహించిన వేడుకలు కూడా ఈ సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తుచేశాయి. అధికారులు, సిబ్బంది పాల్గొనడంతో పండుగ ప్రాధాన్యం మరోసారి ప్రతిఫలించింది. జిల్లా కోర్టు కార్యాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌తో పాటు పలువురు కోర్టు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. సంప్రదాయ పండుగల ద్వారా సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించే కార్యక్రమాలు నిర్వహించడం ఈ వేడుకలో ప్రధాన అంశంగా నిలిచింది.

## తాటి శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి మంత్రి పరామర్శ

**- బేగంపేటలో నివాళులర్పించిన పొన్నం ప్రభాకర్**

**- చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి**

**- కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి**

**- కుటుంబానికి ధైర్యం చెప్పిన మంత్రి**



**పెద్దపల్లి, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య):**

పెద్దపల్లి జిల్లా బేగంపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన తాటి శ్రీనివాస్ గౌడ్ కుటుంబాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ సోదరుడైన శ్రీనివాస్ గౌడ్ నివాసానికి వెళ్లిన మంత్రి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబంలో చోటుచేసుకున్న విషాద ఘటన పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. తాటి శ్రీనివాస్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మృతుడి మరణం పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ వారిని ఓదార్చారు. కుటుంబానికి ఎదురైన నష్టంపై విచారం వ్యక్తం చేశారు. బేగంపేట గ్రామంలోని శ్రీనివాస్ గౌడ్ నివాసానికి వెళ్లిన మంత్రి, కుటుంబ సభ్యులను వ్యక్తిగతంగా పరామర్శించారు. వారి బాధను పంచుకుంటూ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించేలా మాట్లాడారు. మృతుడికి నివాళులర్పించి, కుటుంబానికి అండగా ఉంటామనే భరోసా కల్పించే ప్రయత్నం చేశారు.

హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ సోదరుడైన తాటి శ్రీనివాస్ గౌడ్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబంలో విషాదం నెలకొంది. ఈ నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వారి ఇంటికి వెళ్లి నివాళులర్పించడం, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. తాటి శ్రీనివాస్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్ వారి దుఃఖంలో భాగస్వామిగా నిలిచి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఆయన నివాసంలో జరిగిన ఈ పరామర్శ కార్యక్రమంలో మృతుడికి నివాళులర్పించడం, కుటుంబాన్ని ఓదార్చడం ప్రధానంగా నిలిచాయి.



# నల్లగొండ

## గ్రామపంచాయతీలో న్యాయ చైతన్య సదస్సు

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత న్యాయ సహాయం**

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. హిమబిందు**




**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య )**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పెద్ద సూరారం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం చట్టాలపై అవగాహన కల్పించేందుకు న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. హిమబిందు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ న్యాయం అందుబాటులో ఉండేలా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తోందని తెలిపారు. పేదలు, ఆర్థికంగా వెనుకబడిన వారు, మహిళలు, పిల్లలు, వృద్ధులు తదితర అర్హులైన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం పొందే అవకాశం ఉందని వివరించారు. కుటుంబ సమస్యలు, ఆస్తి వివాదాలు, మహిళల హక్కులు, బాలల రక్షణ, కార్మికుల హక్కులపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు భయపడకుండా సంబంధిత న్యాయ సేవా సంస్థలను సంప్రదించి తగిన సహాయం పొందాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండె జానమ్మ, ఉపసర్పంచ్ పెండెం అరుణ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి టీ. అనిల్ కుమార్, మహేష్, గోవర్ధనం, యాదయ్య, రాములు, పారా లీగల్ వాలంటీర్ భీమనపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు




**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య )**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, మహిళల ఔన్నత్యానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ అన్నారు. ప్రకృతిని, పూలను ఆరాధిస్తూ మహిళలు జరుపుకునే బతుకమ్మ వేడుకలను సంస్థ కార్యాలయంలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మినీ భారతదేశంగా పేరుగాంచిన భారత ఆహార సంస్థలో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు సుహృద్భావ వాతావరణంలో జరగడం అభినందనీయమన్నారు. నూతనంగా ఏర్పాటైన డివిజనల్ కార్యాలయంలో నిర్వహించిన తొలి బతుకమ్మ వేడుకలు ఇవేనని తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ సీనియర్ అధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఐక్యతకు, సామూహిక జీవన విధానానికి బతుకమ్మ పండుగ నిదర్శనమని అన్నారు. వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు భక్తిశ్రద్ధలతో రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధికారులు కె. కృష్ణమూర్తి, ప్రకాశ్, సజిత్, రాము, కాశి రెడ్డితో పాటు ఉద్యోగులు హిమబిందు, ఝాన్సీ, దివ్య, సరిత, రమ్య, వైష్ణవి, కిరణ్మయి, స్వాతి, యోగిత, భగవతి, గిరీష్మ, మౌనిక, శిరీష, ఫరీద్, సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జనార్ధన్, మనోహర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

**మహిళలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి**

**తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి**

**నల్లగొండ బ్యూరో, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య )**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా తెలంగాణ ఆడపడుచులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ప్రకృతిని ఆరాధిస్తూ పూలను పూజించే గొప్ప సంప్రదాయం బతుకమ్మ పండుగ ప్రత్యేకత అని పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రజల ఐక్యతకు, సోదరభావానికి నిదర్శనమన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో బతుకమ్మ పండుగ ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పడంలో బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదని, మహిళల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మనకున్న అనుబంధానికి ప్రతీక అని పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బతుకమ్మ పండుగ మహిళల మధ్య ప్రేమానురాగాలను, కుటుంబాల మధ్య అనుబంధాలను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA · TELUGU DAILY



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయమే లక్ష్యం

**- సామ రామ్మోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి..**

**- మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్ యెన్నం పిలుపు..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య):**

రాబోయే మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని బృందావన్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో వారు పాల్గొని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బూత్ స్థాయి ఏజెంట్లకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని క్షేత్రస్థాయిలో పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, విద్యా, ఉపాధి రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించాలని తెలిపారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు అంతర్గత విభేదాలకు తావివ్వకుండా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి డివిజన్, వార్డు స్థాయిలో ప్రణాళికాబద్ధంగా ప్రచారం నిర్వహించి, ఓటర్లతో నిరంతరం సమన్వయం కొనసాగించాలని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల నిబంధనలపై అవగాహన పెంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు జి. మధుసూదన్ రెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, అనిరుధ్ రెడ్డి, ఈ. శంకర్, మేఘా రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్‌పర్సన్ సరిత, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్, మిథున్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిరాజ్ ఖాద్రీ, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పసుల రాజుతో పాటు మేయర్, డిప్యూటీ మేయర్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, బూత్ స్థాయి ఏజెంట్లు పాల్గొన్నారు.







# మహబూబ్‌నగర్

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ ప్రత్యేక కార్యాచరణ

**- సామ రామ్మోహన్ రెడ్డి విజయానికి సమష్టిగా కృషి చేయాలి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య):**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అప్పన్నపల్లి బృందావన్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్--హైదరాబాద్--రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, పీసీసీ నాయకులు, డీసీసీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో కలిసి ఎన్నికల కార్యాచరణపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పట్టభద్రులు, నిరుద్యోగ యువత, విద్యావంతుల అభ్యున్నతి కోసం చేపడుతున్న చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మిథున్ రెడ్డి సూచించారు. అర్హులైన పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై దృష్టి సారిస్తూ, ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి వారి సమస్యలు, ఆకాంక్షలను తెలుసుకోవాలని కోరారు. పట్టభద్రుల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, ఎన్నికల ప్రచారాన్ని క్షేత్రస్థాయిలో విస్తృతం చేయాలని, ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి పార్టీ శ్రేణులంతా ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# పట్టభద్రుల ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించాలి: ఎమ్మెల్యే జీఎంఆర్..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య):**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) పిలుపునిచ్చారు.

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి జీఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో సుమారు 55 శాతం ఓట్లు మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఉన్నాయని తెలిపారు. ప్రతి ఓటు కీలకమని, అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయించాలని సూచించారు.

నాయకులు, కార్యకర్తలు పట్టభద్రులను వ్యక్తిగతంగా కలిసి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని, ఓటరు జాబితాలను పరిశీలిస్తూ ఎన్నికల సన్నాహాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని, బీఆర్ఎస్ మూడో స్థానంలో నిలుస్తుందని జీఎంఆర్ ధీమా వ్యక్తం చేశారు.





# పోచమ్మ దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తాం

**- ఎనుగొండ పోచమ్మ ఆలయ కమిటీ సమావేశంలో మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్..**



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య):**

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎనుగొండ పోచమ్మ కాలనీలో పోచమ్మ దేవాలయ కమిటీ నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, రాబోయే ఉత్సవాల నిర్వహణ తదితర అంశాలపై నూతన కమిటీ సభ్యులతో ఆమె చర్చించారు. దేవాలయ ప్రాంగణ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు కార్పొరేటర్ పెద్దగోల నరసింహులు, ఆరో వార్డు కార్పొరేటర్ రామస్వామి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, కాలనీ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



# మక్తల్- నారాయణపేట నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**- శంకుస్థాపనలకే పరిమితమైన పనులు.. కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చేందుకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం పాదయాత్ర..**

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య ):**

మక్తల్--నారాయణపేట నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాదయాత్రకు సిద్ధమయ్యారు. పలుమార్లు శంకుస్థాపనలు చేసినా పనులు ముందుకు సాగకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

శనివారం ఉదయం 9 గంటలకు మక్తల్ పట్టణంలోని నారాయణపేట చౌరస్తా నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్ర నిర్వహించి, కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొననున్నారు. మక్తల్ నుంచి నారాయణపేట జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు ఈ రహదారి ప్రధాన మార్గం. ముఖ్యంగా అత్యవసర వైద్య సేవల కోసం రోగులను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంలో ఈ రహదారి కీలకంగా ఉంది. అయితే రహదారి గుంతలమయంగా మారడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నాలుగు లైన్ల రహదారి నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించి, పనులు త్వరగా పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



# రైతుల లో-వోల్టేజీ సమస్యకు పరిష్కారం..

**- నియోజకవర్గంలో 2,000కు పైగా ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ: ఎమ్మెల్యే జీఎంఆర్..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య):**

రైతులకు లో-వోల్టేజీ సమస్యలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా దేవరకద్ర నియోజకవర్గంలో ఇప్పటివరకు 2,000కు పైగా ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) తెలిపారు. మూసాపేట్ మండలం జానంపేట సబ్‌స్టేషన్ వద్ద అడ్డాకుల, మూసాపేట్ మండలాల రైతులకు వ్యవసాయ అవసరాల కోసం ట్రాన్స్‌ఫార్మర్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో జానంపేట సబ్‌స్టేషన్ పరిధిలో లో-వోల్టేజీ కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. అప్పట్లో రైతుల సమస్యల పరిష్కారం కోసం ఇదే సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. రైతుల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన అనుభవంతో ప్రస్తుతం విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీతో చర్చించి పెద్ద సంఖ్యలో ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేయించడంతో పాటు, నియోజకవర్గంలో లో-వోల్టేజీ సమస్యను తగ్గించేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మదనాపురం మండలం తిరుమలాయపల్లిలో లో-వోల్టేజీ సమస్య పరిష్కారానికి రూ.15 కోట్లతో పీటీఆర్ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే నియోజకవర్గంలో 12 విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని, మూసాపేట్ మండలంలో మరో 133/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన చేసి పనులు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రైతులకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, విద్యుత్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# రైతుల పంటలను కాపాడాలి

**- పంట నష్టంపై సమగ్ర సర్వే చేపట్టి పరిహారం అందించాలి..**

**- బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్..**

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య):**

రైతుల పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల వారీగా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటల పరిస్థితిపై సమగ్ర సర్వే నిర్వహించాలని కోరారు. ఎన్ని ఎకరాల్లో పంటలు సాగయ్యాయి, ఎక్కడ నీటి కొరత ఉంది, ఎంత విస్తీర్ణంలో పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందనే వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందించాలని సూచించారు. వ్యవసాయ, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి పంటలకు అవసరమైన నీరు, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటి కొరత, విద్యుత్ సమస్యల కారణంగా పంట నష్టం జరిగితే క్షేత్రస్థాయిలో అంచనా వేసి, నష్టపోయిన అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి సాగు చేస్తున్న రైతులు పంటలు ఎండిపోతే తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని పంటలను కాపాడటంతో పాటు, నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్, మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, కడియాలకుంట సర్పంచ్ రాజు నాయక్, బోయ శంకర్, కుడుముల బాలరాజ్, కృష్ణ యాదవ్, ప్రశాంత్ గౌడ్, గణేష్ నాయక్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 150 || ఆదివారం || అక్టోబర్ 18, 2026



# పెద్దపల్లి

## సార్ పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

**పెద్దపల్లి అక్టోబర్-17, (వార్త వేదిక సూర్య):**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సార్ ) ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఎస్ఐఆర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న విచారణలను పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన వారికి నోటీసులు జారీ చేసి, తదుపరి చర్యలను సకాలంలో చేపట్టాలని తెలిపారు. ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఓటర్ల ఇళ్లకు వెళ్లి నోటీసులు అందజేయడంతో పాటు, అవసరమైన ధ్రువీకరణ పత్రాలను వారి ఇళ్ల వద్దే స్వీకరించాలని సూచించారు. ఓటర్ల అర్హతలను నిర్ధారించే సమయంలో సంబంధిత పత్రాలను జాగ్రత్తగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు, అనర్హుల నమోదు, ద్వంద్వ నమోదులు లేకుండా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పరిధిలోని దరఖాస్తులు, ఓటర్ల వివరాలకు సంబంధించిన రికార్డులను భౌతిక పత్రాల రూపంలో సక్రమంగా నిర్వహించి, భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరచాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఎలక్షన్ పర్యవేక్షకులు విజయ్ , సంబంధిత ఎన్నికల అధికారులు, పాల్గొన్నారు.






## నేడు మంత్రి శ్రీధర్ బాబు పర్యటన వివరాలు

**మంథని అక్టోబర్ -17 (వార్త వేదిక సూర్య )**




ఐటి మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు పర్యటన వివరాలు నేడు (ఆదివారం) ఉదయం 9 గంటలకు మంథనిలో పలు కార్యక్రమంలలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటలకు మంథని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అలీఫ్ మరియు డిఆర్డిఏ మెప్మా , సీఎస్ఆర్ ద్వారా మంథని మున్సిపల్ పరిధిలో కుట్టు మిషన్లు ఏర్పాటుచేసి 600 మందికి ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ పంపిణీ. (నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 3040 మందికి కుట్టు మిషన్ ఉచిత కోచింగ్ ఇవ్వడం జరిగింది వారికి సర్టిఫికెట్లు కూడా అందజేయడం జరిగింది.) కోటి రూపాయలు విలువచేసే 302 మందికి సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు మంత్రి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ చేయనున్నారు. మధ్యాహ్నం 2 గంటకు (మెప్మా ఆధ్వర్యంలో )మహిళా ఇందిరా శక్తి కింద మంజూరైన నూతన ఆయిల్ మిల్ (మున్సిపల్ కార్యాలయం దారిలో ) ప్రారంభోత్సవం చేయనున్నారు. అనంతరం మహాలక్ష్మి దేవాలయంలోని అమ్మవారిని దర్శించుకొనున్నారు. మంత్రి సహాయకులు ఆకుల చంద్రశేకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- మంథనిమాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని, అక్టోబర్ -17:( వార్త వేదిక సూర్య ):** దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వేడుకున్నారు. దుర్గాదేవీ నవరాత్రోత్సవాల్లో బాగంగా మంథని పట్టణంలోని హనుమాన్‌నగర్‌లో శ్రీ దుర్గాదేవి సంస్థాన్‌లో ప్రతిష్ఠించిన అమ్మవారిని కుటుంబసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో మంథని నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో,సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం పుట్ట దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో వారు దీక్షాపరులకు స్వయంగా బిక్ష వడ్డించారు. అనంతరం దీక్షాపరులు పుట్ట దంపతులను శాలువాతో సత్కరించి మహాఅన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## టీఎంయూ జెండా ఆవిష్కరించి ఘనంగా సంబరాలు

డిపో సెక్రటరీ కేకే రెడ్డి



**మంథని, అక్టోబర్ -17: ( వార్త వేదిక సూర్య) :**

ఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో విజయం సాధించిన తెలంగాణ మజ్దూర్ యూనియన్, ఎంప్లాయిస్ యూనియన్ ఐక్య కూటమి. మంథని డిపో లో టీఎంయూ మంథని డిపో సెక్రటరీ కేకే రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ మజ్దూర్ యూనియన్ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణి చేసిటపాకాయలు కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిజియన్ నాయకులు ఐలయ్య. తెలంగాణ మంథని డిపో అధ్యక్షులు శేఖర్, సెక్రెటరీ కేకే రెడ్డి, నాయకులు మునీర్, తిరుపతి, సదువులయ్య, శ్రీనివాస్, రవి, విజేందర్, జనార్దన్, విమల్, రాములు, గ్యారేజ్ సెక్రటరీ కృష్ణ, శ్రీనివాస్, విజయ్, మెకానిక్ విజయ్, ఖలీల్, చంద్రమౌళి, మండల్ శ్రీనివాస్, స్వామి, నీలా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుడినిర్మాణానికి పునాది వేసింది పుట్టమధే

- అందరి సహకారంతో త్వరలో ప్రారంభోత్సవం
- మాజీ ఎమ్మెల్యే, దేవాలయ చైర్మన్లకు సన్మానం

**మంథని, అక్టోబర్ 17:(వార్త వేదిక సూర్య ) :**

మంథని నియోజకవర్గం రామగిరి మండలం నాగేపల్లి గ్రామం లోని వెంకటేశ్వరస్వామి గుడి నిర్మాణానికి పునాది వేసింది మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకరే అని దేవాలయ చైర్మన్ వేగోలపు శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. శనివారం నాగేపల్లి వెంకటేశ్వరస్వామీ దేవాలయం ఆవరణలో నెలకొల్పిన దుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. వెంకటేశ్వర ఆలయం ఇక్కడ పురుడుపోసు కున్నదంటే దానికి ప్రధాన కారణం పుట్ట మధూకరే అని కొనియాడారు. ఆయన మొదట రూ. 8 లక్షలు మండపం నిర్మాణానికి కేటా యించడంతో గుడి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, ఆయన స్ఫూర్తితో నిర్మాణం మొదలు పెట్టి బీఆరెస్ హయాం లోనే నిర్మాణం పూర్తి చేసిన ట్లు తెలిపారు. అందరి సహకారంతో త్వరలోనే మిగతా పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవం చేస్తామ ని ఆయన తెలిపారు. అనంతరం గుడి నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, ఆలయ చైర్మన్ వేగోలపు శ్రీనివాస్ గౌడ్, గద్దల శంకర్ లతో పాటు బీఆరెస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్, మాజీ జడ్పీటీసీ మేదరబోయిన కుమార్ యాదవ్ లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వేగోలపు రామాభాను నాయకులు కాపురవేన భాస్కర్, పుల్లెల కిరణ్, బుర్ర శంకర్ గౌడ్, ధర్ముల రాజసంపత్, పాశం ఓదెలు, గండి సత్యనారాయణ గౌడ్, ఆసం తిరుపతి, వేగోలపు మల్లన్న, దామెర శ్రీనివాస్, బొంకూరి పోచమ్, కాట అనిల్, మహేందర్, దుద్దిల్ల రాజు, పోలు సంతు, వేగోలపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## నెమళ్ల వేట.. కుక్కలపైకి నెట్టేస్తున్నారా?

- మైత్రి కంపెనీ పరిసరాల్లో కలకలం.. బస్తాల్లో నెమలి ఈకలు, కాల్చిన అవశేషాలపై అనుమానాలు!
- కుక్కలే వేటాడితే.. ఈకలు, కాలిన అవశేషాల వెనుక అసలు కథేంటి?
- అటవీ శాఖ విచారణతోనైనా నిజాలు నిగ్గు తేలేనా?

**మహబూబ్ నగర్ బ్యూరో, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య):**

జాతీయ పక్షి నెమళ్ల మరణాల వ్యవహారం జడ్చర్ల నియోజకవర్గ పరిధిలో తీవ్ర చర్చకు దారితీస్తోంది. నవాబుపేట మండలం కారూరు, రాజాపూర్ మండలం చెన్నవెల్లి, జడ్చర్ల మండలం పోలేపల్లి శివారు ప్రాంతాల్లో నెమళ్లను వేటాడి చంపుతున్నారంటూ స్థానిక రైతులు చేస్తున్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. మైత్రి లైఫ్ సైన్సెస్ కంపెనీ పరిసరాల్లో బస్తాల్లో నెమలి ఈకలు, కాల్చిన అవశేషాలు కనిపించినట్లు వచ్చిన సమాచారం అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోంది. కంపెనీలో పనిచేస్తున్న వలస కార్మికులపై రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి అధికారిక నిర్ధారణ ఇంకా వెలువడలేదు. మరోవైపు, కుక్కలు నెమళ్లను వేటాడి తిన్నట్లు తమ విచారణలో తేలిందని జడ్చర్ల ఫారెస్ట్ ఇన్‌స్పెక్టర్ తెలిపినట్లు సమాచారం. దీంతో నెమళ్లను కుక్కలే వేటాడితే.. బస్తాల్లో ఈకలు, కాల్చిన అవశేషాలు ఎలా వచ్చాయి? అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

### విచారణతో నిజాలు బయటపడేనా?

నెమళ్ల మరణాల వెనుక అసలు కారణాలను నిర్ధారించాల్సిన బాధ్యత అటవీ శాఖపై ఉంది. కేవలం ప్రాథమిక విచారణతోనే వ్యవహారాన్ని ముగించకుండా, ఘటనా స్థలంలో లభ్యమైనట్లు చెబుతున్న ఆధారాలను శాస్త్రీయంగా పరిశీలించి, అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఈ విషయమై జిల్లా అటవీ అధికారి నవీన్‌రెడ్డిని వివరణ కోరగా, సోమవారం విచారణకు పిలుస్తామని తెలిపినట్లు సమాచారం. జాతీయ పక్షి సంరక్షణ విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నెమళ్ల మరణాలకు కారణం ఏమిటి? బాధ్యులెవరు? కుక్కల వేట అన్న వివరణకు ఆధారాలేమిటి? ఈ ప్రశ్నలన్నింటికీ అటవీ శాఖ సమగ్ర విచారణే సమాధానం చెప్పాల్సి ఉంది.

## పీఆర్టీయూ రాష్ట్రా అసోసియేట్ అధ్యక్షునిగా డి. రఘు ఎన్నిక

**మంథని, అక్టోబర్ -17, (వార్త వేదిక సూర్య):**



మంథని మండలం సూరాయపల్లి పాఠశాలలో ఎస్జీటీ గా విధులు నిర్వహిస్తున్న దాసరి రఘు ను ఉపాధ్యాయులకు చేస్తున్న సేవను గుర్తించి, మూడవసారి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అక్టోబర్ 15,16 వ తేదీలలో నల్గొండలోని జీ ఏం గార్డెన్స్ లో జరిగిన 6 వ పీఆర్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో 2026-28 కీ సంబందించిన ఎన్నికలలో మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, రాష్ట్రా అధ్యక్షుడు సుంకరి బిక్షం గౌడ్ , రాష్ట్రా ప్రధాన కార్యదర్శి భట్టాపురం మధుసూదన్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గండు కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ , మా ఎన్నికకు సహకరించిన మంథని మండల అధ్యక్షుడు గాదర్ల కొమురయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి సురేష్ తదితరులుకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

- టీజేజేఏసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సీహెచ్ రవీందర్

**పెద్దపల్లి,అక్టోబర్ -17,(వార్త వేదిక సూర్య):**



తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, విశిష్ట జీవన విధానానికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ తెలంగాణ జర్నలిస్ట్ జే ఏ సి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చేరాల రవీందర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ప్రకృతిని, పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. ఆడపడుచులు అందరూ కలిసి ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ ఆడుకోవాలని, ఈ పండుగ ప్రతి ఇంటా సంతోషాన్ని, ఆయురారోగ్యాలను, సమృద్ధిని నింపాలని ఆకాంక్షించారు. అలాగే చెరువులు, ఘాట్ల వద్ద బతుకమ్మ విసర్జన కార్యక్రమాలు సురక్షితంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రజలందరూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ, సంబరాలను ఆనందంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఎల్ ని నో ప్రభావంతో నీళ్లు వృధా చేయకూడదని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారి

**మిడ్జిల్ అక్టోబర్ 17( వార్తా వేదిక సూర్య):**

జిల్లాలోని అన్ని మండలాల అధికారులకు గ్రామపంచాయతీ సర్పంచులకు సెక్రటరీలకు నీటిని వృధా చేయకుండా గ్రామాలలో కట్టడి చేయాలని వివరించారు గ్రామాలలో ఎక్కడైనా పైపులైన్లు లీకేజీలు గాని పలిగి పోవడం గాని జరిగిన వెంటనే మరమ్మతులు చేయించాలి వాటర్ ట్యాంక్ నిండిన తర్వాత వెంటనే మోటర్లు ఆపేయాలని ఆపరేటర్లు అందుబాటులో ఉండాలని కోరారు పబ్లిక్ లైన్లో నుండి అనధికార కనెక్షన్లు ఏమైనా ఉంటే తీసేయాలి మరియు పబ్లిక్ కుళాయిలకు ఆన్ ఆఫ్ నల్లాలు పెట్టించి నీళ్ల పొదుపు చేయాలని ఊర్లలో చాటింపు ద్వారా ప్రజలకు సమాచారం చేరవేయాలి అని అధికారులకు సమాచారం జారీ చేశారు ఇళ్లల్లో నుంచి మురికి నీరు రోడ్లపైకి రాకుండా ఇంకుడు గుంతలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు





రంగారెడ్డి

# మల్కాపూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు కార్యక్రమం**



తుర్కపల్లి 17(వార్త వేదిక సూర్య ): యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారి ఆదేశాల మేరకు ఈరోజు గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు నిత్యావసర సరుకులు పొందే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ద్వారా లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి రావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారి ఆదేశాల మేరకు గ్రామస్థాయిలో ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు అందించేందుకు సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. ఇందులో భాగంగా మల్కాపూర్ గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టడం పట్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి మల్కాపూర్ గ్రామ సర్పంచ్ సోన్నాల రఘు, ఉపసర్పంచ్ బాలయ్య, వార్డు సభ్యులు సత్యనారాయణ, రాజు, లత, సెక్రటరీ వెంకటేశం, జీపీఓ కుమార్‌తో పాటు గ్రామ ప్రజలు హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి సిబ్బంది సమక్షంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు చేరేలా కృషి చేయడం, ప్రజలకు అవసరమైన సేవలను అందుబాటులోకి తీసుకురావడం వంటి కార్యక్రమాలు ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయి. మల్కాపూర్ గ్రామంలో నిర్వహించిన ఈ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ద్వారా గ్రామస్థులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, సిబ్బంది, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రగతి కాలనీలో ఇంటింటికీ వెళ్లి పట్టభద్రుల ఓటరు నమోదు



రాజేంద్రనగర్, అక్టోబర్ 17 ( వార్త వేదిక సూర్య ) :



హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ పరిధిలోని ప్రగతి కాలనీలో ఇంటింటికీ వెళ్లి పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు కాలనీలోని ఇళ్లకు వెళ్లి అర్హులైన పట్టభద్రులను కలిసి ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పిస్తూ నమోదు ప్రక్రియను చేపట్టారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన వారందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు గోద పాండు యాదవ్, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల డివిజన్ కన్వీనర్ నవారు మురళీధర్ రెడ్డి, కో-కన్వీనర్లు కె. శ్రీకాంత్ రెడ్డి, పి. సంతోష్ గౌడ్, బీజేపీ సీనియర్ నాయకులు బొమ్మరాజు నరసింహ, కొవ్వకుల బాబు, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి ఉడుత లక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

## అమ్మవారి నామస్మరణతో మార్మోగిన నవరాత్రి వేడుకలు

సికింద్రాబాద్, అక్టోబర్ 17(వార్త వేదిక సూర్య)



శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని సాయి గాయత్రి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆర్గనైజర్ సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. చింతకింది మల్లేష్, చింతకింది సాయి కిరణ్, సాయి శరణ్, గంగపుత్ర సాయి, నేత, ఒగ్గు శ్రీధర్, వినోద్, సాయి కాంత్, గణేష్, వైషు, శ్రీనివాస్ రావు, రాకేష్, అక్షిత్, అశోక్, మంద ఈశ్వర్, స్వర్గం బాబురావు, కర్నాటి ఆనంద్ కుమార్, గబ్బెట రాజు, వల్లపు కృష్ణమూర్తి, తౌటం సతీష్, తిరుమల రవి, దిండిగల్ శ్రీకాంత్, తిరుమల సంతోష్, వల్లపు మురళి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో జై భవాని అసోసియేషన్ అధ్వర్యంలో అమ్మవారి జాగారం..

సికింద్రాబాద్, అక్టోబర్ 17(వార్త వేదిక సూర్య)



జై భవాని అసోసియేషన్ ఆధ్వర్యంలో రాము చారి నేతృత్వంలో అమ్మవారి జాగారం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ నాయకులు మాజీ వార్డు మెంబర్ సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు సికింద్రాబాద్ ఎస్సి ఎస్టి బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..అమ్మవారి నామస్మరణతో జాగారం చేశారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, సమాజంలో సుఖశాంతులు, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రవి ప్రసాద్ గౌడ్, చింతకింది మల్లేష్, పంపరి యాదగిరి, అనిల్ పాల్గొన్నారు.

# రామోజీనాయక్ తండలో న్యాయ సేవల మెగా డ్రైవ్ ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయ సహాయం అందించడమే లక్ష్యం: న్యాయ సేవా సంస్థ మెంబర్ సెక్రటరీ సి.హెచ్. పంచాక్షరి**



తుర్కపల్లి17 ( వార్త వేదిక సూర్య ): జాతీయ న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో అర్హులైన ప్రజలకు న్యాయ సేవలు అందించడం, చట్టాలపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా తుర్కపల్లి మండలంలోని రామోజీనాయక్ తండ గ్రామంలో ఆగస్టు 25 నుంచి నిర్వహిస్తున్న న్యాయ సేవల మెగా డ్రైవ్ ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ సి. హెచ్. పంచాక్షరి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు.

**న్యాయ సేవలు ప్రతి అర్హుడికి చేరాలి**

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ సి. హెచ్. పంచాక్షరి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించడం, న్యాయ





సహాయం అందించడం న్యాయ సేవా సంస్థల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ మెగా డ్రైవ్‌లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుని రామోజీనాయక్ తండ ప్రజలకు పలు సేవలు అందించిందని పేర్కొన్నారు. గ్రామంలోని బాలికలకు సైకిళ్లు, యువతకు పోటీ పరీక్షల పుస్తకాలు అందించిన రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది ఎం.ఎ. రహీం సేవలను, కంటి అద్దాలు అందించిన రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు వివేరా వెంకట్‌రెడ్డి సహకారాన్ని ఆయన అభినందించారు.

**హక్కులతో పాటు విధులూ ముఖ్యం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు మిలింద్ కాంబ్లే మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులను తెలుసుకుని వాటిని సాధించుకోవాలని సూచించారు. ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక విధులు కూడా ప్రతి ఒక్కరికీ ఉన్నాయని, వాటిని బాధ్యతగా పాటించాలని అన్నారు.

ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజలకు చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని, చట్టాలకు అనుగుణంగా నడుచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. న్యాయ సేవల మెగా డ్రైవ్ కోసం రామోజీనాయక్ తండను ఎంపిక చేయడం గ్రామ ప్రజలకు మంచి అవకాశమని పేర్కొన్నారు. గ్రామానికి చట్టపరంగా, ప్రభుత్వపరంగా అందాల్సిన సంక్షేమ ఫలాలను అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రజలకు లబ్ధి**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. మాధవీలత మాట్లాడుతూ మెగా డ్రైవ్‌లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల సహకారంతో అర్హులైన గ్రామస్తులకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. గ్రామంలో ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించడం ఈ కార్యక్రమంలో ముఖ్యమైన విజయమని పేర్కొన్నారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వారికి న్యాయ సహాయం అందించామని వివరించారు.

హైకోర్టు న్యాయవాది, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షుడు ఎం.ఎ. రహీం మాట్లాడుతూ పేదరికం లేదా ఇతర కారణాలతో ఎవరూ తమ రాజ్యాంగ హక్కులను కోల్పోకూడదని అన్నారు. గ్రామస్థాయిలో అక్షరాస్యతతో పాటు న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం అవసరమని తెలిపారు.

గ్రామ సర్పంచ్ బానోతు సతీష్ మాట్లాడుతూ తమ గ్రామాన్ని మెగా డ్రైవ్ కోసం ఎంపిక చేసి, వివిధ ప్రభుత్వ శాఖలను సమన్వయం చేస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేసిన న్యాయ సేవాధికార సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

**రేషన్ షాప్, సబ్‌సెంటర్ ప్రారంభం**

ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రేషన్ షాప్, సబ్‌సెంటర్‌ను ప్రారంభించారు. బొమ్మలరామారం ప్రాంతంలోని జి.సి.ఎం.సి.సి.ఐ బాలబాలికలు మాదకద్రవ్యాల నిషేధం, బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ చిన్న నాటికలను ప్రదర్శించారు. న్యాయమూర్తులు బాలబాలికలకు పుస్తకాలను బహుకరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సి.హెచ్. శ్రీనివాస్, డి.ఆర్.డి.ఎ. పీడీ నాగిరెడ్డి, తుర్కపల్లి ఎస్ఐ, తహసీల్దార్, ఎంపీడీవో తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో వైష్ణవి ట్యుటోరియల్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



తుర్కపల్లి17 ( వార్త వేదిక సూర్య ): యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో శ్రీ వైష్ణవి ట్యుటోరియల్స్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్యుటోరియల్స్ నిర్వాహకులు కూరేళ్ల కల్పన నాగరాజు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో గొప్పవని అన్నారు. ప్రకృతితో మమేకమై, పూలను పూజిస్తూ జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి పండుగల ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఈ వేడుకల్లో శ్రీ వైష్ణవి ట్యుటోరియల్స్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. సంప్రదాయబద్ధంగా సాగిన ఈ వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో ఉత్సాహంగా ముగిశాయి.

## అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన అంతస్తుల తొలగింపు

**ఆదిబట్ల సర్కిల్--15 పరిధిలో జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారుల చర్యలు**

ఆదిబట్ల, అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య): జీహెచ్‌ఎంసీ శంషాబాద్ జోన్ పరిధిలోని ఆదిబట్ల సర్కిల్--15లో భవన నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టారు. ఆదిబట్ల గ్రామ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన మూడో, నాలుగో అంతస్తుల నిర్మాణ భాగాలను శనివారం తొలగించినట్లు కార్యాలయ రికార్డుల్లో నమోదు చేశారు.

సంబంధిత భవనానికి స్టిల్ట్‌తో పాటు రెండు అంతస్తుల నిర్మాణానికి మాత్రమే అనుమతి ఉండగా, క్షేత్రస్థాయిలో స్టిల్ట్‌తో పాటు నాలుగు అంతస్తుల వరకు నిర్మాణం చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. దీంతో అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన అదనపు



అంతస్తులపై చర్యలు తీసుకున్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 150
ఆదివారం
18 అక్టోబర్ 2026

# ఔటర్ రింగ్ రోడ్డుపై కారులో మంటలు

**తృటిలో తప్పిన ప్రమాదం!**

**రంగారెడ్డి జిల్లా ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్డు వద్ద కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కలకలం**



ఆదిభట్ల అక్టోబర్ 17: (వార్త వేదిక సూర్య)

రంగారెడ్డి జిల్లా ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్డు వద్ద కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో కలకలం రేగింది. నాగార్జునసాగర్ నుంచి వస్తున్న ఓ కారులో ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఆకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. కారులో మంటలు చెలరేగడాన్ని గమనించిన ప్రయాణికులు అప్రమత్తమై వెంటనే కిందకు దిగారు. దీంతో వారు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం. అయితే, కారులో మంటలు చెలరేగడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.




# ఉద్యమకారుల అలైబలై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



**అమరవీరుల స్తూపం వద్ద గోడపత్రిక ఆవిష్కరణ**

**ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి**

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ ఉద్యమకారుల ఐక్యతను చాటేందుకు ఈ నెల 25న నిర్వహించనున్న ఉద్యమకారుల అలైబలై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యమకారుల సంక్షేమ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద శనివారం గోడపత్రికను ఆవిష్కరించారు.

ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో నాగోల్‌లోని శుభం ఫంక్షన్ హాల్‌లో అలైబలై కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని ఉద్యమ సంఘాలు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కన్వీనర్ బండి మహేష్ కోరారు. ఈ సందర్భంగా సంఘం కోఆర్డినేటర్ మడుపు వేణుగోపాలరావు మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 25న జరిగే అలైబలై కార్యక్రమం ద్వారా ఉద్యమకారుల ఐక్యత, శక్తిని చాటాలని పిలుపునిచ్చారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో సమన్వయకర్తలు వినోద్ కుమార్ గుప్తా, తాళ్ల వెంకటేష్ గౌడ్, ఆముదాల యాదగిరి, మండల సమన్వయకర్తలు సుధాకర్, మడుపు గోపాల్, మంచాల మండల నాయకుడు నూతనగంటి శేఖర్, యాచారం నాయకులు నారిమల యాదయ్య, వెంకటేష్ యాదవ్, ఉద్యమకారులు గాజుల గోపాల్, భర్తకి రాజు, జహీర్ భాయ్, లక్ష్మీపతి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బతుకమ్మ వేడుకలు

**కేంద్ర మంత్రి - కిషన్ రెడ్డి**

సికింద్రాబాద్, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య)

తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను రాష్ట్రవ్యాప్తంగా మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకుంటున్నారని బొగ్గు గనుగుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. శనివారం మోండా డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొంతం దీపిక మాట్లాడుతూ..బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మలను అలంకరించి, వాటి చుట్టూ చేరి మహిళలు వలయాకారంలో తిరుగుతూ పాటలు పాడటం ఈ పండుగలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. సంప్రదాయ దుస్తులు ధరించి, ఆభరణాలతో ముస్తాబై మహిళలు పాల్గొనడంతో పండుగ వాతావరణం మరింత శోభాయమానంగా మారుతుందాని పేర్కొన్నారు.

# అమ్మవారి ప్రతి పేరులోనూ ఒక జీవితం

**ఒక సందేశం...మనిషి ఎలా బతకాలో చెప్పే ఒక అర్థం ఉంది.**

**లిదుర్గామాత అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**



కూకట్ పల్లి, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య) :

దేవీ శరన్నవరాత్రుల పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి గ్రామంలో కొలువైన రామాలయం, కేపీహెచ్బీ 9వ ఫేజ్ లలో ఏర్పాటు చేసిన పలు మండపాలని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం సందర్శించి దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రుల వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపాయి అని అన్నారు.

నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ అమ్మవారిని రోజుకొకరూపంలో అలంకరిస్తూ కొలుస్తారని. మన తెలంగాణ ప్రాంతంలో దసరా పండగ పెద్ద సంబురంగా జరుపుకుంటారన్నారు. నియోజకవర్గం ప్రజల క్షేమం కోరుతూ అమ్మవారిని ప్రార్థించానన్నారు. అందరికి ముందుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ ల అధ్యక్షులు కావేటి నాగార్జున, రాజేష్ శంకర్ గౌడ్, అరవింద్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కొండల్ రెడ్డి, మల్లి యాదవ్, చైతన్య యాదవ్, అంజి రెడ్డి, పవన్, భార్గవ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కెపిహెచ్బి 4వ ఫేస్ కాలనీ పట్ల ప్రభుత్వ చిన్నచూపు ఎందుకు?

**ప్రశ్నిస్తున్న జనసేన నాయకులు కొల్లా శంకర్.**

కూకట్ పల్లి, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య) :



కూకట్‌పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి కాలనీ 4వ ఫేస్ వాసులు తీవ్రమైన నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ఇక్కడి కెపిహెచ్బి స్థానికుల పట్ల ప్రభుత్వం, అధికారుల వైఖరి ఎందుకు ఇంత చిన్నచూపుగా ఉందంటూ జనసేన నాయకులు కొల్లా శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వీర్యంగా మారిన పార్కులు మొక్కలు పెరిగి, చెత్తాచెదారంతో పార్కులు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి, భయాందోళన కలిగిస్తున్న పాముల బెడద, కాలనీలో సరైన పారిశుద్ధ్యం లేకపోవడం, పిచ్చిమొక్కలు పెరగడంతో పాములు ఇళ్లలోకి వస్తున్నాయి. రాత్రి సమయాల్లోనే కాకుండా పగటిపూట కూడా పాములు సంచరిస్తుండటంతో చిన్నారుల తల్లిదండ్రులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు.

**తాగుబోతులకు అడ్డాగా మారిన 4 ఫేస్ పార్కులు**

రాత్రి వేళల్లో యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. గంజాయి, మద్యం విచ్చలవిడిగా సేవిస్తూ స్థానికులను, మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నా పట్టించుకునే వారే లేరు. రాత్రివేళల్లో పోలీసు గస్తీ (పాత్రోలింగ్) పెంచాలని తెలియజేసారు. తక్షణమే కెపిహెచ్బి 4వ ఫేస్ కాలనీ వాసుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆళ్ల నరేంద్ర (అడ్వాకెట్ ), వీరామహిళలు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

**మాజీ శాసనసభ్యులు ఇంచార్జీ రమావత్ రవీంద్ర కుమార్**



దేవరకొండ అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య ):-

దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జీ రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజులుగా ప్రకృతిని ఆరాధిస్తూ, వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి తెలంగాణ ఆడబిడ్డలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల నడుమ రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రకృతితో మమేకమై, పూలను పూజిస్తూ జరుపుకునే బతుకమ్మ పండుగ మన సంస్కృతికి ప్రత్యేక గుర్తింపునిస్తుందని తెలిపారు. బతుకమ్మ పండుగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ప్రకృతిని పరిరక్షించాలని, పచ్చదనాన్ని పెంపొందించాలని, నీటి వనరులను కాపాడుకోవాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. సద్దుల బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సంతోషాన్ని నింపాలని, తెలంగాణ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు

# కేతావత్ చంద్రు మృతి బాధాకరం



**- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**



దేవరకొండ అక్టోబర్ 17( వార్త వేదిక సూర్య ):-

చింతపల్లి మండలం ప్రశాంతపురి తండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్య నాయక్ సోదరుడు కేతావత్ చంద్రు మృతి చెందడం తీవ్ర బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. కేతావత్ చంద్రు మృతి పట్ల రవీంద్ర కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ఆకాంక్షించారు. కేతావత్ చంద్రు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, చింతపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నవజీవన్ నగర్‌లో ఘనంగా ఉచిత మెడికల్ క్యాంపు

**ఆరోగ్యమే నిజమైన వరం: బండి రమేష్**

బాలానగర్, అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య) :



కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్‌లో పాస్టర్ క్రిస్టఫర్, సులోచన ఆధ్వర్యంలో "హెల్త్ ఈజ్ ఏ బ్లెస్సింగ్" అనే నినాదంతో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ సిరిసిల్ల రాజన్న తో పాటు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యమే సమాజానికి నిజమైన సంపద అని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. నేటి బిజీ జీవితంలో అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించేందుకు వైద్య పరీక్షలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో మెడికల్ క్యాంపులను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం ద్వారా ఎంతోమందికి ప్రయోజనం చేకూరుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ మెడికల్ క్యాంపు నిర్వహించిన పాస్టర్ క్రిస్టఫర్, సులోచనను బండి రమేష్ అభినందించారు.

ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి, లక్ష్మయ్య, పులి శివకుమార్ గౌడ్, శ్రీకాంత్ పటేల్, మధు మోహన్, జిల్లా శివ, జావిద్, రేణుక, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం



రాజేంద్రనగర్, అక్టోంబర్ 17 ( వార్త వేదిక సూర్య ) :
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాటేదాన్‌లోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శనివారం మహాలక్ష్మి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు సోమ శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి వీరబొమ్మ సురేష్ గుప్తా, కోశాధికారి కొండా కృష్ణయ్య గుప్తా, కార్యనిర్వాహక అధ్యక్షుడు అర్థం శ్రీనివాసులు గుప్తా, మాజీ అధ్యక్షుడు అర్థం లక్ష్మయ్య గుప్తా, అలాగే ఆర్యవైశ్య సంఘం పెద్దలు రంగ ప్రభాకర్ గుప్తా, వీరబొమ్మ లింగయ్య గుప్తా, సంఘం అధ్యక్షుడు చెవ్వ రవీందర్ గుప్తా, పొదుపు సంఘం అధ్యక్షుడు సరాబు అనంతం గుప్తా, కలకొండ రామలింగయ్య గుప్తా, కుంచకూరి పుల్లయ్య గుప్తా, సోమ అశోక్ గుప్తా, గుడిపల్లి శేఖర్ గుప్తా, పోలిశెట్టి ఉపేందర్ గుప్తా, గంగోల నర్సింహా గుప్తా, నేలంటి నర్సింహా గుప్తా, మాడిశెట్టి రమేష్, ఓరుగంటి మల్లేష్ గుప్తా, వనమాల సురేష్ గుప్తా, సంపత్ కుమార్ గుప్తా, చిగుళ్లపల్లి సత్యనారాయణ గుప్తా, గంగోల వెంకటేష్ గుప్తా, గుడిపల్లి రవీందర్ గుప్తా, వలకొండ విజయకుమార్ గుప్తా, యల్లా బాలరాజ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల కల సాకారం రూ.2.10 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం



## రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

## రంగారెడ్డి గూడెంలో సబ్‌స్టేషన్, మహిళా సమాఖ్య భవనం ప్రారంభం.. లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ అక్టోబర్ 17 ( వార్తా వేదిక సూర్య):-
పీఏ పల్లి మండల పరిధిలోని రంగారెడ్డి గూడెం గ్రామపంచాయతీలో రైతులకు విద్యుత్ సమస్యలు లేకుండా వ్యవసాయానికి మెరుగైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శనివారం పీఏ పల్లి మండలం మేడారం గ్రామ పరిధిలోని రంగారెడ్డి గూడెంలో రూ.2.10 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. అలాగే పీఏ పల్లి మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంగారెడ్డి గూడెం ప్రాంతంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలన్నది స్థానిక ప్రజలు, రైతుల పదేళ్ల కల అని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ కల సాకారమైందని పేర్కొన్నారు. నూతన సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడంతో పరిసర ప్రాంతాల రైతులకు విద్యుత్ సరఫరా మెరుగుపడటంతో పాటు, లో-వోల్టేజీ, అధిక లోడ్ వంటి సమస్యలు తగ్గేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు

రైతులు విద్యుత్ సమస్యల కారణంగా పంట నష్టపోయే పరిస్థితి రాకూడదని, సబ్‌స్టేషన్ పరిధిలోని రైతుల పంట పొలాల్లో ఒక్క గుంట భూమి కూడా విద్యుత్ సమస్యలతో ఎండిపోకుండా అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. రైతుల సంక్షేమం,



వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు

అనంతరం మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ మహిళా సంఘాలకు సమావేశాలు నిర్వహించుకోవడానికి, సంఘ కార్యకలాపాలపై చర్చించుకోవడానికి, పొదుపు, రుణాలు, స్వయం ఉపాధి వంటి అంశాలపై ప్రణాళికలు రూపొందించుకోవడానికి ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. మహిళలు సంఘటితంగా ముందుకు సాగుతూ ఆర్థికంగా బలోపేతం కావాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా పీఏ పల్లి మండలానికి చెందిన కల్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేయాలని, లబ్ధిదారులు ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, రైతులకు విద్యుత్ సమస్యలు లేకుండా చూడటం, మహిళా సంఘాలకు అవసరమైన వసతులు కల్పించడం, పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలవడం ప్రభుత్వ ప్రాధాన్యతలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ఎస్సీ డీఈ ఏ ఈ లు ఆపరేటర్లు సంబంధిత అధికారులు కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్ గుడిపల్లి ఎస్సై నరసింహులు పెద్ద అడిసర్లపల్లి తాసిల్దార్ కాంగ్రెస్ పార్టీ పీఏ పల్లి మండల అధ్యక్షులు నెర్మటి సతీష్ రెడ్డి, జిల్లా నాయకులు ఏవీ రెడ్డి, సత్యం రెడ్డి, జిల్లా కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, రంగా రంగారెడ్డిగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలుగూరి జయమ్మ, భాస్కర్ రెడ్డి, మేడారం గ్రామపంచాయతీ సర్పంచ్ గొంగడాల వెంకటయ్య, మదర్ గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ రాగం అంజయ్య, గన్పిల్ భీమనపల్లి సర్పంచ్ కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుడిపల్లి మండల పార్టీ అధ్యక్షులు మావిల్ల లక్ష్మీనారాయణ యువ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మద్దిమడుగు రామస్వామి, సర్పంచుల పోరం రాష్ట్ర నాయకులు కొర్ర రాంసింగ్ నాయక్ అక్కంపల్లి గ్రామపంచాయతీ





సర్పంచ్ మద్దిమడుగు వినోద్ కుమార్ పోతిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తూటిపల్లి నగేష్ గణపురం గ్రామపంచాయతీ సర్పంచ్ తోటకూర వెంకటయ్య పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి తిరుమలగిరి సర్పంచ్ దుగ్గాల గ్రామపంచాయతీ సర్పంచ్ వివిధ గ్రామ పంచాయతీలు మండల పీఏ పల్లి మాజీ ఎంపీపీ తీర సత్యనారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళలు గ్రామ పెద్ద మనుషులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తపల్లి బీఆర్ఎస్ నాయకులు

## గ్రామ సమస్యలు, పార్టీ బలోపేతం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చ



దేవరకొండ అక్టోబర్ 17 ( వార్త వేదిక సూర్య ):-
నేరడుగొమ్ము మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పద్మ హన్మ నాయక్, రమేష్, ఫుల్ సింగ్ తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# వడ్త్య రమేష్‌నీ మర్యాద పూర్వకంగా కలిసిన హోమంతల పల్లి బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు



దేవరకొండ అక్టోబర్ 17 (వార్త వేదిక సూర్య):-
చింతపల్లి మండలం ఉమ్మతల పల్లి బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ స్రవంతి రమేశ్ బృందం బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ గారినీ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ గారినీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ హోమంతలపల్లి సర్పంచ్ స్రవంతి రమేశ్, ఉప సర్పంచ్ అల్వాల్, తదితరులు పాల్గొన్నారు



# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

దేవరకొండ అక్టోబర్ 17 ( వార్త వేదిక సూర్య):-



శనివారం రోజున చందంపేట మండలంలోని బుడ్డోనితండా గ్రామానికీ చెందిన మాజీ ఉప సర్పంచ్ శ్రీమతి శ్రీ నేనావత్ బాలు నాయక్, నీలా, గార్ల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి యజమానులకు శుభాకాంక్షలు తెలిపి జిల్లా నాయకులు పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, మాజీ సర్పంచ్లు అంజయ్య, లావుద్య బాలు, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, వెంకులు, శ్రీను, మరియు తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో దుర్గామాతను దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆడికే రాజు

రాజేంద్రనగర్, అక్టోంబర్ 17 ( వార్త వేదిక సూర్య ) :



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆడికే రాజు సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆడికే రాజు మాట్లాడుతూ... దసరా నవరాత్రులు భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకలని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి దసరా పండుగ ప్రతీక అని, ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మురారి, బోలా సింగ్, కిషోర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ నగర్‌లో భక్తిశ్రద్ధలతో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

## -ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి పూజా కార్యక్రమానికి ఆహ్వానం పలికిన వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వీడేం రమేష్ నేత

రాజేంద్రనగర్, అక్టోంబర్ 17 ( వార్త వేదిక సూర్య ) :
మార్కండేయ నగర్‌లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మాజీ హోంశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వీడేం రమేష్ నేతృత్వంలో సభ్యులు కలిసి అమ్మవారి పూజా కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, నవరాత్రి ఉత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించడంతో పాటు కాలనీవాసుల మధ్య ఐక్యతను బలోపేతం చేస్తాయని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కాలనీవాసులు, భక్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం అసోసియేషన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 150
ఆదివారం
18 అక్టోబర్ 2026



## దేవి నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన వడ్త్య రమేష్

**దేవరకొండ అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య):-**

దేవరకొండ పట్టణంలో ముత్యాలమ్మ బజార్ లో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బి ఆర్ ఎస్ -దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ అనంతరం బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్ గారినీ శాలువా మెమంటో తో సత్కరించారు ఈ కార్యక్రమంలో నేతల వెంకటేష్ పంగ అజయ, శివ,నాగరాజు,కాలనీ వాసులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## దేవరకొండ మున్సిపాలిటీ 17వ వార్డులో దేవి నవ రాత్రుల మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

**దేవరకొండ అక్టోబర్ 17 ( వార్త వేదిక సూర్య ):-**



దేవి నవరాత్రుల మహోత్సవాలను పురస్కరించుకుని, దేవరకొండ పట్టణంలోని 17వ వార్డులో శ్రీ హరిహర దేవస్థానం వద్ద వెలసిన జగన్మాత అమ్మవారికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ గారు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ--- జగన్మాత ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సకల ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని, ప్రజలందరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు

ఈ పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## దాండియా వేడుకల్లో విషాదం..

MVSR కాలేజీలో ఘోర ప్రమాదం!

లిఫ్టింగ్ స్టాండ్ కూలి విద్యార్థిని మృతి.. 12 మందికి గాయాలు

దాండియా వేడుకల్లో విషాదం.. MVSR కాలేజీలో ఘోర ప్రమాదం!

లిఫ్టింగ్ స్టాండ్ కూలి విద్యార్థిని మృతి.. 12 మందికి గాయాలు

**ఆదిభట్ల: అక్టోబర్ 17(వార్తా వేదిక సూర్య)**





రంగారెడ్డి జిల్లా నాదరుల్లోని ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల లో నిర్వహించిన దాండియా వేడుకల్లో ఊహించని విషాదం చోటుచేసు కుంది. వేడుకల సందర్భంగా లిఫ్టింగ్ స్టాండ్ కూలిపోవడంతో ఒక విద్యార్థిని మృతి చెందగా, మరో 12 మంది గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు.

మృతురాలిని సోనీగా గుర్తించి నట్లు సమాచారం. ప్రమాదంలో ఆమె సోదరికి కూడా తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, స్టాండ్ నిర్మాణం మరియు భద్రతా ఏర్పాట్లపై అధికారుల దర్యాప్తు కొనసాగుతోంది.

# యువ ప్రతిభను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

### షార్ట్ ఫిల్మ్స్‌తో సామాజిక చైతన్యం కల్పించాలి
### యువ ఫిల్మ్ మేకర్స్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపు

**రంగారెడ్డి అక్టోబర్ 17 (వార్తా వేదిక సూర్య):**

యువతలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. షార్ట్ ఫిలిమ్స్ ద్వారా సామాజిక సమస్యలపై ప్రజల్లో చైతన్యం కల్పించాలని తెలంగాణ యువ ఫిల్మ్ మేకర్స్‌కు పిలుపునిచ్చారు.

శనివారం హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్--2026' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువ దర్శకులు, సృజనాత్మక కళాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు ఈ అవార్డుల కార్యక్రమం గొప్ప వేదికగా నిలుస్తుందన్నారు.

హైదరాబాద్‌ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ చలనచిత్ర నిర్మాణ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నేతృత్వంలో సినీ పరిశ్రమ అభివృద్ధికి, స్థానిక యువతకు అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రెండు, మూడు నిమిషాల నిడివి గల షార్ట్ ఫిలిమ్స్ ద్వారా ఒక కథను ప్రేక్షకులకు అర్థమయ్యేలా చెప్పడం సృజనాత్మకతతో కూడుకున్న విషయమని పేర్కొన్నారు. అవార్డులు పొందని వారు నిరుత్సాహపడకుండా తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు.

నీటి పొదుపుపై చైతన్యం కల్పించాలి

ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే వర్షాభావ పరిస్థితులు, తాగునీటి కొరత, పెరుగుతున్న ఉష్ణోగ్రతలపై ప్రజలను అప్రమత్తం చేసేలా యువ దర్శకులు సందేశాత్మక చిత్రాలు రూపొందించాలని భట్టి విక్రమార్క కోరారు. మనుషులు,



మొండి గౌరెల్లి గ్రామంలో వర్షముని శ్రీనివాస్ కు బహుమతి ప్రధానం చేస్తున్న బట్టి విక్రమార్క



పశువులు, పక్షులకు అవసరమైన నీటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, నీటి పొదుపు, విద్యుత్ పొదుపుపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు.

వాతావరణ మార్పుల కారణంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, విద్యుత్ వినియోగం కూడా గణనీయంగా పెరుగుతోందని అన్నారు. రానున్న నెలల్లో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందుబాటులో ఉన్న నీటి వనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. సృజనాత్మకతతో రూపొందించిన చిన్న చిత్రం సైతం సమాజంపై గొప్ప ప్రభావం చూపగలదని, యువ ఫిల్మ్ మేకర్స్ తమ ప్రతిభను సామాజిక ప్రయోజనాలకు వినియోగించాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలోని రంగుల మాదిరిగానే యువత జీవితాలు కూడా విజయాలతో విరబూయాలని ఆకాంక్షిస్తూ కళాకారులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యుడు దయానంద్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, జ్యూరీ సభ్యులు వెన్నెల గద్దర్, విమలక్క, సినీ ప్రముఖులు, కళాకారులు, యువ ఫిల్మ్ మేకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# షార్లెట్‌లో తెలుగు సంబురాలు



మిషిగన్‌లో నాట్స్ చాప్టర్ ప్రారంభం

అమెరికా: అమెరికాలోని షార్లెట్‌లో నిర్వహించిన 'షార్లెట్ తెలుగు సంబరాలు--2026' వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు, యువత ప్రదర్శించిన శాస్త్రీయ సంగీతం, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తొమ్మిది శాస్త్రీయ అంశాలతో నిర్వహించిన సైన్స్ ఫెస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తానా, జీటీఏ, ఆప్టా తదితర తెలుగు సంస్థలు భాగస్వాములయ్యాయి.

నాట్స్ అధ్యక్షుడు రాజ్ అల్లాడా హాజరయ్యారు. ఈ సందర్భంగా 800 కొత్త రిజిస్ట్రేషన్లు నమోదైనట్లు నిర్వాహకులు తెలిపారు. మరోవైపు, తెలుగు సంస్కృతి పరిరక్షణ, సామాజిక సేవల విస్తరణ లక్ష్యంగా నార్త్ అమెరికన్ తెలుగు సొసైటీ (నాట్స్) మిషిగన్ చాప్టర్‌ను ఫార్మింగ్టన్ హిల్స్‌లో ప్రారంభించారు. చాప్టర్ కోఆర్డినేటర్‌గా శ్రీదేవి మణేపల్లి, జాయింట్ కోఆర్డినేటర్‌గా మహి బొల్లవరం నియమితులయ్యారు.

రవి చాలంటి, హేమ సూరపరాజు, జ్యోతి జవ్వాది, అనుపమ దివాకర్లకు వివిధ బాధ్యతలు అప్పగించారు. నాట్స్ చైర్మన్ కిషోర్ కంచర్ల, అధ్యక్షుడు రాజ్ అల్లాడా మాట్లాడుతూ తెలుగు సమాజానికి సేవలందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా మనోరమ గాంధీ, సంధ్య శ్రీ ఆత్మకూరి, మనబడి, సన్నీ రెడ్డి, డాక్టర్ హరినాథ్ పోలిచెర్లను సత్కరించారు. విద్యార్థుల కూచిపూడి ప్రదర్శనలు అలరించాయి. మహిళా సాధికారత, యువ నాయకత్వం, తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు ప్రతి మూడు నెలలకు ఒక ప్రధాన సేవా కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. వివిధ తెలుగు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. పీఆర్వో జీకే మీడియా గణేష్ - కుమార్.

# జంతర్ మంతర్ వద్ద హింసపై ఫిర్యాదులకు ప్రత్యేక పోర్టల్



**ఢిల్లీ :** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఇటీవల చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేశారు. సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన హైపవర్డ్ ఎంక్వైరీ కమిటీ (హెచ్‌పీఈసీ) ఈ పోర్టల్‌ను ప్రారంభించింది. ఈ ఏడాది జులైలో ఢిల్లీ జంతర్ మంతర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక ఘటనలపైనా విచారణ చేయనున్నామని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించింది. బాధితులు, పోలీసు సిబ్బంది ఫిర్యాదుల కోసం ష్ట్రజూవఎ.అఱఎ.ఱఅ పోర్టల్‌ను ప్రారంభించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఘటనలకు సంబంధించిన అన్ని అంశాలపై హైపవర్డ్ ఎంక్వైరీ కమిటీ విచారణ చేపట్టనుంది. పెల్లెట్ గన్స్ వినియోగంపైనా ప్రత్యేక దృష్టి పెట్టనుంది. మహిళా నిరసనకారులను లక్ష్యంగా చేసుకుని జరిగిన దాడులు, వేధింపులపైనా కమిటీ విచారించనుంది. ఇరు వైపుల నుంచి జరిగిన హింస, ఆస్తుల విధ్వంసాన్ని పరిశీలించనుంది.

బాధితులు తమ ఫిర్యాదులు, వినతిపత్రాలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేసేందుకు కమిటీ అవకాశం ఇచ్చింది. బాధితులు కోరుకుంటే వారి గుర్తింపును గోప్యంగా ఉంచేలా పోర్టల్‌ను రూపొందించారు. బలహీన వర్గాల సాక్షులకు తగిన రక్షణ కల్పించే ఏర్పాట్లు చేశారు. అలాగే.. హింసాత్మక ఘటనలకు సంబంధించిన సమాచారం, సూచనలు అందించేందుకు ఇతరులకు కూడా అవకాశం ఇచ్చారు. భౌతికంగా ఫిర్యాదు చేయాలనుకునేవారు ఢిల్లీలోని హెచ్‌పీఈసీ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. ఆ కార్యాలయ చిరునామా: శిక్షా సదన్, 17, రౌస్ అవెన్యూ ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, న్యూఢిల్లీ -- 110002. పని దినాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరిస్తారు. పోస్టు ద్వారా లేదా hpec2026.enquiry@nic.in ఈ-మెయిల్ ద్వారా కూడా ఫిర్యాదులు పంపవచ్చు.

# భార్యను గొంతు నులిమి చంపి.. ఆత్మహత్య చేసుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్!



**గురుగ్రామ్ :** హరియాణాలోని గురుగ్రామ్‌లో దారుణమైన ఘటన చోటుచేసుకుంది. ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ తన భార్యను గొంతు నులిమి హత్య చేసి, అనంతరం తాను ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అక్టోబర్ 15 గురుగ్రామ్ సెక్టార్ 68లోని ప్రముఖ ఎం3ఎం మెరీనా అపార్ట్‌మెంట్‌లో ఈ ఘటన జరగ్గా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...

బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మొహమ్మద్ అస్లాం (30), కేరళకు చెందిన ఫర్హానా (28) కొన్నేళ్ల క్రితం పెళ్లి చేసుకున్నారు. వీరు గురుగ్రామ్ సెక్టార్ 68లో నివాసం ఉంటున్నారు. అస్లాం సెక్టార్ 58లోని ఓ ఐటీ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా, ఫర్హానా గృహిణి. అక్టోబర్ 15న ఉదయం అస్లాం తన కంపెనీ సీనియర్ అధికారులకు ఒక ఇమెయిల్ పంపాడు. తాను బలవన్మరణానికి పాల్పడుతున్నానని, తన తండ్రికి, ఇంటి యజమానికి ఈ విషయాన్ని తెలియజేయాలని ఆ మెయిల్‌లో పేర్కొన్నాడు.

కంపెనీ అధికారులు వెంటనే అప్రమత్తమై అపార్ట్‌మెంట్ యజమానికి, ఆపై పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లగా.. ఫర్హానా మృతదేహం నేలపై పడి ఉంది. మరో గదిలో అస్లాం ఫ్యాన్ హుక్‌కు వేలాడుతూ విగతజీవిగా కనిపించాడు. ఘటనా స్థలంలో ఫోరెన్సిక్ బృందం ఒక సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకుంది. భార్యను గొంతు నులిమి చంపిన తర్వాతే అస్లాం ఆత్మహత్య చేసుకుని ఉంటాడని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. అయితే వీరి మధ్య గొడవలకు గల అసలు కారణం ఏమిటనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and Printed at **SURYA DIGITAL PRINTERS,** H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State -508252. Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:-TGTEL/25/A0305, Cell:9985389183. EmailId:vaarthavedhikasurya2025@gmail.com